 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

రైతులను పట్టించుకోని సీఎంను దేవుడు క్షమించడు. ఓ వ్యక్తి అహంకారానికి రైతులు బలైపోయారు. రైతుల ఆత్మ బలిదానాలకు సీఎం అసమర్థతే కారణం. డ్రైనేజీ, సాగునీరు, రహదారుల వ్యవస్థల్ని పూర్తిగా నాశనం చేశారు. టీడీపీ, జనసేన గెలుపు.. మార్పునకు నాంది పలకాలి. మిచాంగ్ తుపానుపై రైతులను అప్రమత్తం చేయలేదు. రైతు ప్రభుత్వాన్ని తీసుకొచ్చి రాష్ట్రాన్ని గెలిపించుకుందాం. రైతులకు విత్తనాలు ఇవ్వలేని ప్రభుత్వం మనకు అవసరమా?.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2990.4 కి.మీ.**

9-12-2023 నడిచిన దూరం: **16.4 కి.మీ.**

# బాధ్యత లేని ప్రభుత్వం ఇది

## తుఫాన్ నష్టంపై కేంద్రానికి నేనే లేఖరాస్తా: చంద్రబాబు



- విపత్తుల్లో కేంద్ర సాయం కోరాలని కూడా ఈ సీఎంకు తెలియదా
- రైతుల బాధలు పట్టించుకోని వీళ్లను దేవుడు కూడా క్షమించడు
- ప్రాజెక్ట్‌ల గేట్ల నిర్వహణ చెయ్యలేని అసమర్థ ప్రభుత్వం ఇది
- నీటి విలువ తెలియని సీఎం జగన్
- ఒకేరోజు నలుగురు రైతుల ఆత్మహత్యలు దారుణం

2

**పర్చూరు నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన టీడీపీ అధినేత**

## మిర్చిరైతు కష్టం చూసి చలించిన చంద్రబాబు

**రూ. 2 లక్షల సాయం ప్రకటన**

పర్చూరు: మిర్చిరైతు కష్టం చూసిన టీడీపీ అధినేత చంద్రబాబు చలించిపోయారు. అక్కడికక్కడే 2 లక్షల రూపాయల సాయం ప్రకటించారు. శనివారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం చెరుకూరు గ్రామం మీదుగా వెళుతుండగా భారీ వర్షాలకు దెబ్బతిన్న 6 ఎకరాల మిరప తోటను పీకేస్తున్న గద్దం శ్రీనివాసరావు అనే రైతును చూసి, వాహనం ఆపి పలకరించారు. దెబ్బతిన్న మిర్చి పంటను పరిశీలించారు. పొలాల్లోని నీరు బయటకు వెళ్లక పోవడంతో మిరప మొక్కలు కుళ్లి పోయాయని శ్రీనివాసరావు చెప్పాడు. చేసేది లేక పంటను పీకేస్తున్నానన్నాడు. దీంతో చంద్రబాబు ఆ రైతుకు రూ. 2 లక్షల సాయం ప్రకటించారు. ధైర్యంగా ఉండాలని రైతుకు సూచించారు.



అధికారంలోకి వచ్చిన వెంటనే

## జీఓ 217 రద్దుచేస్తాం!



- చెరువులు తిరిగి మత్స్యకారులకు అప్పగిస్తాం
- నిబంధనలను తొలగించి మత్స్యకారులను ఆదుకుంటాం
- ఉల్లిగడ్డలు, బంగాళా దుంపలకు తేడా తెలియని సీఎం
- మత్స్యకారులతో ముఖాముఖిలో యువనేత లోకేష్

7

## సిగ్గు లేని జగన్ పత్రిక తప్పుడు రాతలు రాస్తోంది: అచ్చెన్నాయుడు



9

## ఓట్ల అక్రమాలపై గట్టిగా పోరాడిన తెలుగుదేశం

నామినేషన్ల వరకు నిఘా కొనసాగించాలి

10


లోపలి పేజీల్లో..

ఆకాశంలో తిరిగితే రైతుల కష్టాలు తెలుస్తాయా? జగన్‌కు చంద్రబాబు సూటి ప్రశ్న — 4

ఒక వైపు దుర్భిక్షం... మరోవైపు తుఫాన్ దిక్కుతోచని స్థితిలో రైతాంగం: అచ్చెన్నాయుడు — 3

ప్రాజెక్ట్‌ల నిర్వహణ గాలికొదిలేసిన దిక్కుమాలిన ప్రభుత్వం: లోకేష్ — 9

మూత్ర విసర్జనలు, హత్యలు, అత్యాచారాలు దళితులకు జగన్‌రెడ్డి రిటర్న్ గిఫ్ట్‌లు: జవహర్ — 9

దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్‌రెడ్డి: కళావెంకట్రావు — 10

ఇతరుల మాట ఆలకించాలి: చంద్రచూడ్ — 10

# బాధ్యత లేని ప్రభుత్వం ఇది

## తుఫాన్ నష్టంపై కేంద్రానికి నేనే లేఖరాస్తా: చంద్రబాబు

పర్చూరు: వైసీపీ ప్రభుత్వ చేతగానితనం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం చెరుకూరులో తుఫాన్‌తో దెబ్బతిన్న పంటపొలాలను శనివారం చంద్రబాబు నాయుడు పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తుఫాన్లను ఎవరూ నియంత్రించలేరు, కానీ దానివల్ల జరిగే నష్టాన్ని తగ్గించే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. హుదుద్ తుఫాన్ సమయంలో వారం రోజుల పాటు బస్సులోనే ఉండి పరిస్థితి మళ్లీ సాధారణ స్థితికి వచ్చే వరకు అక్కడే ఉన్నా. నేడు మీ పంటలు మునగటానికి కారణం ఎవరు? ఈ చేతకాని ముఖ్యమంత్రి కాదా? నాలుగున్నరేళ్ల నుంచి ఎక్కడైనా పంట కాలువల్లో పూడిక తీశారా? డ్రెయిన్లు శుభ్రం చేశారా? ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా? తుఫాన్ వస్తుందని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదు. కనీసం రైతులకు అవసరమైన గోతాలు కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఇది. నేనొస్తున్నాని తెలిసే జగన్ బయటకొచ్చి గాల్లో తిరిగి తాడేపల్లికి వెళ్లిపోయాడు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ముఖ్యమంత్రికి బాధ్యత లేదా? అహంకారంతోనే జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనంచేస్తున్నాడు. ఇంత వరకు ఎన్ని ఎకరాల్లో పంట నష్టం జరిగిందో ప్రభుత్వం దగ్గర లెక్కలు లేవు. తుఫాన్ నష్టంపై అధ్యయనానికి కేంద్ర బృందాన్ని ఎందుకు పిలవలేదు? ఇతను సాయం చేయడు, బయట వాళ్లను సాయం చేయనివ్వడు. ప్రజలను సర్వనాశనం చేయడానికే ఈ ముఖ్యమంత్రి ఉన్నాడు. తుఫాన్ నష్టంపై నేనే కేంద్రానికి లేఖ రాస్తాను. రైతుల బాధలు పట్టించుకోని వీళ్లను దేవుడు కూడా క్షమించడు? ప్రాజెక్టుల గేట్లు మరమ్మతులు చేయించలేని ఈ ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతాడంట అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.



### ముఖ్యమంత్రి, మంత్రులకు బాధ్యత లేదా

ఆలుగడ్డకు ఉల్లిగడ్డకు తేడా తెలియని సీఎంకు రైతుల భాధలు ఏంతెలుస్తాయి? శుక్రవారం ఒక్క రోజునే రాష్ట్రంలో నలుగురు రైతులు అత్మహత్యలు చేసుకున్నారు. దీనికి కారణం జగన్‌రెడ్డి కాదా? ఈ సీఎంకి నీటి విలువ తెలియదు. పోలవరం పూర్తి చేసి ఆ నీకు ృ కృష్ణా డెల్టాకు తీసుకురావాలి. ఇది పూర్తయితే నీటి సమస్య ఉండదు. టీడీపీ హయాంలో పట్టిసీమ నిర్మించి జూలైలోనే నీళ్లిచ్చి పంట పొలాల్ని సస్యశ్యామలం చేశాం. నాలుగున్నరేళ్ల నుంచి పట్టిసీమ నీళ్లు నిలిపివేశారు. పట్టిసీమను నేను నిర్మించాన్న కారణంతోనే జగన్ రెడ్డి దాని నుంచి నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు గుండ్లకమ్మ ప్రాజెక్ట్ 2వ గేటు కొట్టుకుపోయింది, దానికి కారణం నేనేనని సిగ్గలేకుండా వైసీపీ మాట్లాడుతోంది. పులిచింతల ప్రాజెక్ట్ గేటు, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది, దానికి కారణం ఎవరు? గుండ్లకమ్మలో గతేడాది 3వ గేటు కొట్టుకుపోయింది, ఇంత వరకు ఎందుకు మరమ్మతులు చేయలేదని అడిగితే పనులు చేయటడానికి ఎవరూ రావటం లేదని చెప్పటం సిగ్గుచేటు. రూ.7 కోట్లు ఖర్చుచేసి గేట్లు మరమ్మతులు చేయలేని ఈ ముఖ్యమంత్రి 3రాజధానులు కడతాడా? గేటు గొట్టుకుపోవటంతో 2 టీఎంసీల నీరు వృథాగా పోయింది. వీళ్లకు ఇసుకపై ఉన్న ప్రేమ రైతులపై లేదు. రైతులు బాధల్లో ఉంటే ముఖ్యమంత్రి, మంత్రులకు బాధ్యత లేదా? నష్టం చూసేందుకు ఎందుకు రాలేదు? నష్టపరిహారం కింద నాడు ఎకరా వరికి రూ.10 వేలు ఉంటే మేం రూ.20 వేలకు పెంచాం. దానిని జగన్‌రెడ్డి నేడు 15 వేలకు తగ్గించారు. పొగాకుకు అనుమతి లేదని ఆపేశారు. మద్యానికి, ఇసుకకు అనుమతి ఉందా? ప్రత్యామ్నాయ పంట చూపించి పొగాకు వద్దనాలి. నాడు పొగాకు పంటకు రూ.15 వేల నష్టపరిహారం ఇచ్చాం. గోడౌన్లలో ఉన్న శనగలు కొనుగోలు చేసేలా సహాయం చేశాం. ఈ తుఫాన్‌కి శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు రైతులంతా నాశనం అయ్యారని చంద్రబాబు అవేదన వ్యక్తం చేశారు.

### అరాచకం రాజ్యమేలుతుంటే అందరం ఏకమవ్వాలి

విపత్తుల సమయంలో నాయకుడనే వాడు ప్రజల్లో ఉండాలి. కానీ జగన్‌రెడ్డి మోసం చేయటంలో దిట్ట, ఎన్నికల ముందు ముద్దులు పెట్టి ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు. నేరాలు చేయటం జగన్‌రెడ్డికి అలవాటు, అయన మాదిరిగా నేరాలు చేసే వ్యక్తిని పర్చూరు వైసీపీ ఇన్‌చార్జ్‌గా నియమించారు. అప్పులు ఎక్కువగా ఉన్న రైతుల్లో దేశంలోనే ఏపీ 1 స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 2వ స్థానంలో ఉంది.దేశానికి అన్నం పెట్టే రైతన్న అప్పుల ఊబిలో కూరుకుపోయారు. జగన్ రెడ్డి రూ.11లక్షల కోట్ల అప్పులు చేశాడు, అన్ని వ్యవస్థలను విచ్ఛిన్నం చేశాడు. 5ఏళ్ల నుంచి మీజీవన ప్రమాణాలు ఏమైనా పెరిగాయా? యువతకు ఉపాధి లేదు, రైతులకు సాయం లేదు, కాంట్రాక్టులకు బిల్లులు లేవు. ఎన్ని చెప్పినా ముఖ్యమంత్రికి సిగ్గూ, ఎగ్గూ లేదు. మీ కోసం రాజీలేని పోరాటంచేస్తాం. ఈప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మీకు న్యాయం చేస్తాం. ప్రభుత్వం స్పందించకుంటే మరో 3 నెలల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. మీఅందరికీ తప్పకుండా న్యాయం చేస్తాం. రేపు ఎన్నికల్లో గెలవాల్సింది వ్యక్తులు కాదు, రాష్ట్రం గెలవాలి. మీ పిల్లల భవిష్యత్ కోసం రాష్ట్రం కోసం ఆలోచించండి. అరాచకం రాజ్య మేలుతుంటే అందరం ఏకమవ్వాలి, రాష్ట్రాన్ని కాపాడు కోవాలి. నేను రాజకీయ పోరాటం చేస్తా తప్ప బూతు లు మాట్లాడను హుందాగా ఉంటా. మీ కోసం ఎలాంటి త్యాగాలకైనా నేనుసిద్ధం. రాబోయే 5ఏళ్లు ఏం చేస్తా నో మీకు చెప్తా. మీ అందరి ఆలోచనలు తీసుకుని రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రణాళిక రూపొందిచి ముందుకెళ్తామని చంద్రబాబు చెప్పారు.

### రైతులు అధైర్యపడి అఘాయిత్యాలు చేసుకోవద్దు

పర్చూరు నియోజకవర్గంలో లక్ష ఎకరాల్లో పంట సాగు చేశారు, 90శాతం నష్టం జరిగింది. పొగాకు పంటకు ఎకరా రూ.50 వేలు, శనగకు రూ.30 వేలు, పత్తికి రూ.50 వేలు ఖర్చు చేసి రైతులు నష్టపోయారు. పత్తికి,పొగాకు ఈ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వబోమని చెబుతోంది.వరికి హెక్టారుకు రూ.30వేలు, ఆక్వాకు రూ.50వేలు, మరణించిన వారి కుటుంబానికి రూ.10 లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షలు సాయం అందించాలి. ఇల్లు కోల్పోతే రూ.లక్ష ఇచ్చి ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలి. దెబ్బతిన్న ఇంటికి రూ.20వేలు, పశువుల షెడ్డుకు రూ.20వేలు, అరటికి రూ.40వేలు, పత్తికి రూ.25వేలు, మిరపకు రూ.50వేలు, వేరుసెనగకు రూ.25వేలు, మొక్క జొన్న కు రూ.15 వేలు, వీధి వ్యాపారులకు రూ.10వేలు పరిహారం ఇవ్వాలి. 5ఏళ్లలో మీలో ఎవరికైనా బీమా అందిందా? కేవలం 16 మంది రైతులకే ఒక ఎకరానికి ఫసల్ బీమా ప్రీమియం కట్టారని చంద్రబాబు ధ్వజ మెత్తారు.

టీడీపీ హయాంలో నల్లమల డ్రెయిన్‌కి రూ.170 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాం, కానీ నేడు పనులు నిలిపేశారు. దాన్ని పూర్తి చేసే బాధ్యత నాది. గుంటూరు ఛానల్ విస్తరణకు రూ.270 కోట్లు ఇచ్చాం, దాన్నీ కూడా జగన్‌రెడ్డి ఆపేశారు. సాకి వాగుసమర్థ నిర్వహణతో పొలాలకు ముంపు లేకుండా చేస్తాం. రైతన్నలు అధైర్యపడి అఘాయిత్యాలు చేసుకోవద్దు. ధైర్యంగా ఉండండి టీడీపీ-జనసేన అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని చంద్రబాబునాయుడు భరోసానిచ్చారు.







చైతన్యరథం

# ఆకాశంలో తిరిగితే రైతుల కష్టాలు తెలుస్తాయా?

# జగన్‌కు చంద్రబాబు సూటి ప్రశ్న

- ఈ ప్రభుత్వం ఆదుకుంటుందన్న నమ్మకం రైతుల్లో లేదు
- జగన్ చేసిన మూడు తప్పులే రైతును నిండా ముంచేశాయి
- పట్టిసీమను విస్మరించారు, డ్రైన్లను పట్టించుకోలేదు, బీమా కట్టలేదు
- ఏ పంటకు ఎంత పరిహారం ఇస్తారో చెప్పాలి
- రూ. 11 లక్షల కోట్ల రూపాయల అప్పు తెచ్చి ఏం చేశారు?

## పర్చూరు, వీరన్నపాలెంల్లో తుఫాన్ బాధితులను ఉద్దేశించి మాట్లాడిన టీడీపీ అధినేత



పర్చూరు: జగన్ రెడ్డి అసమర్థ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. బాపట్ల జిల్లా పర్చూరు, వీరన్నపాలెంల్లో తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలను శనివారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఆకాశంలో తిరిగితే రైతుల బాధలు కనపడతాయా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. భూమిపైకి వస్తే రైతుల బాధలు తెలుస్తాయన్నారు. ఈ ప్రభుత్వంలో అన్ని కులాలు, వర్గాలు తీవ్రంగా నష్టపోయాయి. రైతులు, కాంట్రాక్టర్లు, విద్యార్థులు, మహిళలు అందరూ బాగా నష్టపోయారు. ఒక్క అసమర్థుడి వల్ల అనేక కుటుంబాలు నష్టపోయాయి. 45 ఏళ్లపాటు నన్ను గౌరవించిన మీ కోసం ఏం చేయాలో చేసి చూపిస్తానని చంద్రబాబు ఉద్ఘాటించారు.

జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన మూడు తప్పుల వల్లే నేడు రైతులు నిండా మునిగారన్నారు. పట్టిసీమను విస్మరించటం, డ్రైన్ల మరమ్మతులను పట్టించుకోక పోవటం, రైతులకు బీమా ప్రీమియం చెల్లించక పోవటం జగన్ చేసిన దారుణమైన తప్పిదాలన్నారు. పట్టిసీమను సరిగ్గా ఉపయోగించుకొని ఉంటే జులైలో పంటలు వేసేవారు, అక్టోబర్ లో పంట చేతికి వచ్చేది ఎవ్వరూ నష్టపోయి ఉండేవారుకాదు. పట్టిసీమను సరిగా వినియోగించుకొంటే.. కట్టిన నాకు మంచి పేరు వస్తుందని దానిని వినియోగంలోకి తేలేదు. ప్రజల ఆస్తిని నిరుపయోగం చేసే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారు? అదే విధంగా మురుగు కాల్వలను బాగు చేసి ఉంటే వర్షపు నీరు వెంటనే బయటకు వెళ్లిపోయి రైతు ఇంతగా నష్టపోయేవాడు కాదు. బీమా ప్రీమియం చెల్లించి ఉన్నా రైతుకు భరోసాగా ఉండేది. ఈ మూడూ చేయకుండా ఈ అసమర్థ ముఖ్యమంత్రి రైతులను దారుణంగా దెబ్బతీశాడన్నారు. అయినప్పటికీ నష్టపోయిన రైతుల్ని ముఖ్యమంత్రి పరామర్శించి, ధైర్యం చెప్పి, అర్థిక సహాయం అందించివుంటే రైతుల్లో ఆత్మస్థైర్యం పెరిగేది. ఎన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందో, పంటల వారీగా చెప్పాలి. ఏ పంటకు ఎంత పరిహారం ఇస్తారో చెప్పాలని ప్రభుత్వానికి చంద్రబాబు సవాల్ విసిరారు.

ఈ సీఎం తనే తెలివైనవాడనుకుంటాడు. సమస్యల గురించి అడిగితే సమాధానం చెప్పకుండా అడిగిన వారిని ఇబ్బంది పెట్టాడు. ఈ అజ్ఞాని, అహంభావి వల్ల లక్షల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. తుపానువల్ల జరిగే నష్టాలను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నించ లేదు. హనుమంతరావు అనే రైతు మిరప పంట నాశన మైతే ప్రభుత్వం కనీసం నష్టాన్ని అంచనా కూడా వేయ లేదు. దీంతో అతను ప్రభుత్వ అధికారులు, నాయకులు ఆదుకుంటారనే నమ్మకం పోయిందంటు న్నాడు. వైసీపీ కిచెందిన ఒకరైతు 10ఎకరాల్లో పంట వేసి నష్టపోయా నని బాధను వ్యక్తంచేశారు. ఇంకో రైతు బాధను చూడ లేక రెండు లక్షలు ఆర్థిక సహాయం చేసి ఆదు కోవడంతో ఎంతో తృప్తిగా ఉంది. ఆ రైతు ఏ పార్టీనో నాకు తెలియదు. నాయకుడెప్పుడు కులం, మతం, పార్టీ అని చూడకూడదని చంద్రబాబు అన్నారు.



### మళ్లీ రైతు రాజ్యం రావాలి

వాగులకు గండి పడి పొలాలను ముంచెత్తుతున్నా ఈ సీఎం పట్టించుకోరు. ఎదురు దాడి చేసి బూతులు తిట్టడం వైసీపీ నైజం. నన్ను కష్ట పెట్టారు.. మీ కోసం సహించాను. ఒక పక్క రైతులు బాధపడుతుంటే.. మరో పక్క సాధికార సదస్సులు పెట్టి ఉపన్యాసాలు ఇవ్వడం భావ్యమా? తుఫాన్ వల్ల సర్వనాశనమయ్యాం, కోలుకుంటామనే నమ్మకంలేదు, దేవుడిలా మీరొచ్చారని ఓ మహిళ నమ్మకంతో ఆనడంతో ఎంతో ఆనందం వేసింది. మళ్లీ రైతు రాజ్యం రావాలి, మిమ్మల్ని ఆదు కొనే రోజులు వస్తాయి. తెలుగుదేశం మీకు చేదోడు, వాదోడుగా ఉంటుంది. తెలుగుదేశం, జనసేన మిమ్మ ల్ని తప్పకుండా ఆదుకుంటాయి. పంట కాలువల్లోని గడ్డి,గుర్రపు డెక్క, జంబు తొలగించకపోవడంతో కాలు వల్లో నీరు పారక రైతాంగం మొత్తం మునిగే పరిస్థితి వచ్చింది. నేను ఏదో ఒక విధంగా ఆదుకుంటానని నాపై విశ్వాసంతో ప్రజలు నన్ను చూసేందుకు తండోప తండాలుగా రావడం సంతోషదాయకం. ప్రస్తుతం రైతులకు కలిగిన నష్టం మామూలు నష్టం కాదు, ఊహించని పరిణామమిది. తనపై రైతుల్లో ఉన్న నమ్మకం చూస్తుంటే తనలో ఆత్మస్థైర్యం మరింత పెరుగుతోందని చంద్రబాబు అన్నారు.

### కాలువల గట్లన్నీ ఆక్రమించేశారు

ఉప్పటూరు నుంచి వస్తూ చూశాను, పరుచూరులో పంట కాలువకు అటుపక్క, ఇటు పక్క గట్లన్నీ వైసీపీ నాయకులు ఆక్రమించుకున్నారు. గట్ల ఆక్రమణ రైతుల కొంప ముంచింది. నాలుగైదు సంవత్సరాలుగా వైసీపీ అసమర్థ పాలనతో అడుగడుగున ప్రజల జీవితాల్లో చీకటీ నెలకొంది. పంటలు నష్టపోయి రైతులు అందరూ అప్పులపాలయ్యారు. రైతుకు కలిగిన నష్టాన్ని ప్రభుత్వమే తీర్చాలి. టీడీపీ హయాంలో పత్తి, పొగాకు, చెరుకు ఇలా అన్నింటికీ నష్టపరిహారం ఇచ్చాం. ప్రజల ఓట్లతో గెలిచిన వ్యక్తులు మీ తలపై భస్మాసుర హస్తం పెట్టారు. ఇలాంటీ విపత్తులు సంభవించినప్పుడు ఆదుకోవాల్సిన పని ప్రభుత్వాలది. జగన్ చేసిన తప్పుడు పనుల వల్ల 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయాం. 11 లక్షల కోట్ల రూపాయల అప్పు తెచ్చాడు, ఏం చేశాడు? రాష్ట్రంలో ఒక్కరికి ఒక్క ఉద్యోగం రాలేదు. 5 ఏళ్ల నుంచి మీ జీవన ప్రమాణాలు ఏమైనా పెరిగాయా? యువతకు ఉపాధి లేదు, రైతులకు సాయం లేదు, కాంట్రాక్టులకు బిల్లులు లేవు. ఎన్ని చెప్పినా ముఖ్యమంత్రికి సిగ్గూ, ఎగ్గూ లేదు. ఈ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదని చంద్రబాబు అన్నారు.



చైతన్యరథం

# విపత్తు సమయంలో పేదల్ని ఆదుకోలేని ప్రభుత్వం ఎందుకు: చంద్రబాబు

## బాపట్ల యానాది కాలనీలో పర్యటించి తుఫాన్ బాధిత ప్రజలను పరామర్శించిన టీడీపీ అధినేత

## యానాదుల్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ





యానాదుల సంక్షేమం కోసం టీడీపీ అధికారంలోకి రాగానే ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తా మని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. శని వారం నాడు బాపట్ల యానాది కాలనీలో చంద్రబాబు పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తుఫాన్‌తో ప్రజలు తీవ్రఇబ్బందులు పడ్డారన్నారు. రెండు మూడు రోజులు నీళ్లలోనే ఉన్నారు. జిల్లా కేంద్రమైన బాపట్లలో యానాదుల పరిస్థితి దయ నీయంగా ఉంది. టీడీపీకి ఓటేశారని సంక్షేమ పథకాలు ఆపేశారని ఓ తమ్ముడు చెబుతున్నాడు. మీకు ఓట్లేయని వారికి సంక్షేమపథకాలు ఇవ్వరా జగన్‌రెడ్డి? టీడీపీ హయాంలో యానాదుల అభివృద్ధికి కృషి చేశాం. విద్య, వైద్యం, ఆరోగ్య పరంగా యానాదులు ఇంకా వెనుకబడి ఉన్నారు. యానాదుల్లో తెలివైన వారున్నారు. ఆ పిల్లల్ని చదివిస్తే ప్రపంచాన్ని సైతం జయి స్తారు. అంతటి మేథో సంపత్తి వారి సొంతం. యానాదులకు కూడా ప్రభుత్వం అందరిలాగే 25 కేజీల బియ్యం ఇవ్వటం ఏంటి? కనీసం 50 కేజీలు కూడా ఇవ్వలేరా? ప్రభుత్వం మాటలు చెప్తోంది తప్ప పేదలను ఆదుకోవటం లేదు. ప్రభుత్వం తక్షణమే రూ.20 వేలు ఇవ్వాలి. విపత్తు సమయంలో పేదల్ని ఆదుకోలేని ప్రభుత్వం ఎందుకు? యానాదుల్లో నాయకత్వం పెరగాలి, మీ జీవితాలు మారాలంటే రాజకీయాల్లో కూడా మీ భాగస్వామ్యం ఉండాలి. యానాదుల్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా. ప్రత్యేక ప్రణాళిక రూపొందించి యానాదుల అభివృద్ధికి కృషి చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

- బాపట్ల





















యనమల ఇలాకాలో

# దుమ్మురేపిన యువగళం

- అడుగడుగునా యువనేతకు ఆత్మీయ స్వాగతం
- కష్టాలు వింటూ... కన్నీళ్లు తుడుస్తూ అడుగుముందుకు



తుని: టిడిపి యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ఇలాకా తుని నియోజకవర్గంలో దుమ్ములేపింది. 217వరోజు శనివారం యువగళం పాదయాత్ర పిఠాపురం నియోజకవర్గం శీలంవారిపాకలు విడిది కేంద్రం నుంచి ప్రారంభమైంది. అడుగడుగునా యువనేతకు జనం బ్రహ్మరథం పట్టారు. తొండంగి మండలం కదారిపేటవద్ద పాదయాత్ర తుని నియోజకవర్గంలోకి ప్రవేశించింది. పెరుమాళ్లపురం వద్ద టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు, తుని ఇన్‌చార్జి యనమల దివ్య నేతృత్వంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు యువనేతకు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులతో నీరాజనాలు పడుతూ యువనేతను స్వాగతించారు. భారీ గజమాలలు, డిజెలు స్వాగతం పలికిన కార్యకర్తలు సైకోపోవాలి – సైకిల్ రావాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. జిఎంఆర్ హాస్పటల్ వద్ద మత్స్యకారులతో ముఖాముఖి సమావేశమైన లోకేష్ వారి సమస్యలు తెలుసుకున్నారు. దారిపొడవునా పాదయాత్రకు సంఘీభావం తెలిపిన వివిధ వర్గాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న కష్టాలను యువనేత ఎదుట ఏకరువు పెట్టారు. మరో 3 నెలల్లో చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం అందరి కష్టాలు తీరుస్తుందని భరోసా ఇచ్చారు. 217వరోజు యువనేత లోకేష్ 16.4 కి.మీ.ల పాద యాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2990.4 కి.మీ.లు పూర్తయింది. యువగళం పాద యాత్రలో ఆదివారం మధ్యాహ్నం శృంగవృక్షంలో కాకినాడ సెజ్ భూనిర్వాసితులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశం కానున్నారు.



















# అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ 217 రద్దుచేస్తాం!

తుని: మత్స్యకారుల పొట్ట కొడుతూ జగన్ తెచ్చిన జీఓ 217 టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దు చేసి, చెరువులు తిరిగి మత్స్యకారులకు అందిస్తామని యువ నేత నారా లోకేష్ పేర్కొన్నారు. తుని నియోజకవర్గం పెరుమాళ్లపురం జీఎంఆర్ హాస్పటల్ సమీపంలో మధ్యాహ్న విడిది కేంద్రం వద్ద మత్స్యకారులతో యువ నేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఉల్లి గడ్డకి, బంగాళా దుంపలకి తేడా తెలియని వ్యక్తి మనకి ముఖ్యమంత్రి అయ్యాడు. జగన్ ఎక్కడ చదివాడో తెలియదు. టెన్త్ పేపర్లు కొట్టేసి పాసయ్యాడు. ఆయన మాటలు విన్నాక పాదయాత్ర చేసింది జగనా లేక డూప్ నా అనే అనుమానం కలుగుతోంది. తుఫాను వలన మత్స్యకారులు, రైతులు నష్టపోతే పరామర్శించే మనస్సు జగన్‌కి రాలేదు. మత్స్యకారులు కష్టాన్ని నమ్ము కొని బతుకుతారు. సాయం చేస్తే జీవితాంతం గుర్తు పెట్టుకుంటారు. గంగమ్మనే నమ్ముకొని మత్స్యకారులు జీవిస్తారు. బాబు హయాంలో ఏపి మత్స్యకారప్రదేశ్... జగన్ హయాంలో ఫినిష్ ఆంధ్ర... బోటు, వలలు, డీజిల్ సబ్సిడీ, బీమా, 50ఏళ్లకే పెన్షన్, వేట నిషేధం సమయంలో సహాయం, జీపీఎస్, మోపెడ్, ఐస్ బాక్సులు, వ్యాన్లు అన్ని మత్స్యకారులకు టీడీపి సబ్సిడీలో అందించింది.టీడీపి హయాంలో మత్స్యకారులకు రూ.800కోట్లు సబ్సిడీ రూపంలో అందించాం. వైసిపి హయాంలో మత్స్యకారులకు చేసింది ఏమీ లేదు. ఒక్క సబ్సిడీ కార్యక్రమం లేదు.





### మత్స్యకారులను ఆదుకుంటాం

పైప్ లైన్ కారణంగా నష్టపోతున్న మత్స్యకారులను టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే అదుకుంటాం. మత్స్యకారుల పిల్లల చదువుల కోసం 3గురుకుల పాఠశాలలు టిడిపి ఏర్పాటు చేసింది. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మరో 5గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బోట్లకి ఇన్స్యూరెన్స్ అందిస్తాం. మత్స్యకారులను గుండెల్లో పెట్టుకొని కాపాడుకునే బాధ్యత నేను వ్యక్తిగతంగా తీసుకుంటాను.జగన్ హయాంలో మత్స్యకారులు బాధితులు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పెట్టిన అనవసర నిబంధనలు తొలగించి వేటకి వెళ్లి చనిపోయిన మత్స్యకారుల కుటుంబాలను అదుకుంటాం.

### జగన్‌కు బీసీలంటే చిన్నచూపు

జగన్ పరదాలు కట్టుకొని పంట పొలాలు పరిశీలించడానికి వెళ్ళాడు. జగన్‌కి బీసీలు అంటే చిన్న చూపు. 26వేల మంది బీసీలపై కేసులుపెట్టారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తాం. టిడిపి హయాంలో మత్స్యకారులు వేటకు వెళ్ళి చనిపోతే వెంటనే ఆ కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం అందించే వాళ్ళం. జగన్ ప్రభుత్వం ఎటువంటి సాయం అందించడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వేట నిషేధం సమయంలో అందరికీ అర్థిక సాయం అందిస్తాం.

### ట్రీట్ మెంట్ ప్లాంట్లు ఏర్పాటుచేస్తాం

జగన్ ప్రభుత్వం ఆక్వా రంగాన్ని, హేచరిస్‌ని చంపేసింది. కాలుష్యం లేని కంపెనీలు తీసుకొచ్చి స్థానికంగా యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కెమికల్, ఫార్మా కంపెనీల వ్యర్థాలు సముద్రంలో కలవకుండా పొల్యూషన్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఎలాఅయితే బోట్లు, ఇంజిన్, వలలు, జీపీఎస్, ఐస్ బాక్సులు ఎలా అయితే ఇచ్చామో...తిరిగి సబ్సిడీలో అందిస్తాం.

### రూ.10 ఇచ్చి వంద కొట్టేస్తున్న జగన్

కుడి చేత్తో 10రూపాయిలు ఇచ్చి ఎడమ చేత్తో 100 రూపాయిలు కొట్టేస్తున్నాడు జగన్. విధులు, నిధులు లేని కార్పొరేషన్లు పెట్టి బీసీలను జగన్ మోసంచేసాడు. బీసీ మంత్రి పేషీలో పనిచేసే ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే దిక్కు లేదు. నేను వైసిపి వారికి, మంత్రికి ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నా.. ఎవరి హయాంలో మత్స్యకారులకు మేలు జరిగిందో చర్చకు నేను సిద్ధం. ఎన్నికల ముందు జగన్ అనేక హామీలు ఇచ్చి మత్స్యకారులను మోసం చేశాడు. 45ఏళ్లకే పెన్షన్, హౌసింగ్ లోన్ కింద 5 లక్షలు, కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేస్తానని చెప్పి మోసం చేసాడు.

### టిడిపి హయాంలోనే మత్స్యకారులకు న్యాయం

మాజీ ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ... టిడిపి హయాంలోనే మత్స్యకారులకు న్యాయం జరిగింది.చెరువుల్లో చేప పిల్లలు వదలడం దగ్గర నుండి చేపలు పట్టుకోవడానికి వలలు ఇవ్వడం వరకూ అన్నీ ఇచ్చి మత్స్యకారులను ఆదుకుంది చంద్రబాబు. టిడిపి హయాంలో బోట్లు,వలలు, జిపిఎస్, మోపెడ్,వ్యాన్లు, ఇతర సామగ్రి అంతా 90శాతం సబ్సిడీలో ఇచ్చాం. వైసిపి ప్రభుత్వం మత్స్యకారుల పొట్ట కొట్టింది.వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సాయం జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇవ్వడం లేదు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత మత్స్యకారులు వేటలో చనిపోతే సాయం కూడా ఇవ్వడం లేదు. ఫార్మా, కెమికల్ కంపెనీల వ్యర్థాలు సముద్రంలో కలవడం వలన మత్స్య సంపద తగ్గిపోతుంది. టిడిపి హయాంలో బోట్లు, వలలు, జిపిఎస్ ఇతర సామగ్రి సబ్సిడీలో అందించే వారు. ఇప్పుడు జగన్ ప్రభుత్వం ఎటువంటి సబ్సిడీ ఇవ్వడం లేదు.

### మత్స్యకార ప్రతినిధులు మాట్లాడుతూ...

కాకినాడ సెజ్‌లో ఉన్న కంపెనీల్లో 70 శాతం స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తాం అని జగన్ హామీ ఇచ్చి మోసం చేశాడు. పైప్ లైన్ కారణంగా బోట్లు, వలలు పోయి నష్టపోతున్నాం. జగన్ ప్రభుత్వం ఎటువంటి నష్ట పరిహారం ఇవ్వడం లేదు. బోట్లకి ఇన్స్యూరెన్స్ లేకపోవడంతో మత్స్యకారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. టిడిపి హయాంలో అమలైన ఇన్స్యూరెన్స్ స్కీం ని వైసిపి అమలు చెయ్యడం లేదు. డీజిల్ సబ్సిడీ పెంచాలి, పెద్ద బోట్లకి 8 వేల లీటర్ల డీజిల్ ఇవ్వాలి. మత్స్యకారుల కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిలకి సహాయం చెయ్యాలి. వేట విరామం సమయంలో అందించే సాయం అందించాలి. మత్స్యకారులకు, బోట్లుకి, వలలు కి జగన్ ప్రభుత్వం లో ఇన్స్యూరెన్స్ అందడం లేదు. డీజిల్ రేటు పెరిగినా జగన్ ప్రభుత్వం సబ్సిడీ పెంచడం లేదు. వలలు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. సముద్రంలో చనిపోతే డాక్టర్ సర్టిఫికేట్ కావాలని జగన్ ప్రభుత్వం అంటుంది.












## చేతగాని సీఎం అవసరమా... వై ఏపీ నీడ్స్ జగన్?!

ఇది తుని నియోజకవర్గం పెరుమాళ్లపురంలో జగన్ సర్కారు ఫిష్ ఆంధ్ర పేరుతో ఏర్పాటు చేసిన చేపల దుకాణం. పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వడం చేతకాని జగన్ రెడ్డి... మత్స్యకారుల పొట్టగొట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. 90 శాతం ఫిష్ ఆంధ్రా అవుట్ లెట్లు ఫినిష్ అయ్యాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని చెప్పి అయిదేళ్ల పుణ్యకాలమూ పూర్తైపోయింది. నమ్మకద్రోహం, అబద్ధాలు, వంచనకు ప్యాంటు, షర్టు వేస్తే జగన్... ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ఇటువంటి చేతగాని, చేవలేని దద్దమ్మ ముఖ్యమంత్రి రాష్ట్రానికి అవసరమా... వై ఏపీ నీడ్స్ జగన్?!

## కాస్త రోడ్ల గురించి కూడా పట్టించుకోండి దాడిశెట్టి గారూ...!

ఇది తుని నియోజకవర్గం పెరుమాళ్లపురంలో జగనన్న గుంతల పథకంలో ఏర్పాటైన భారీగోతులు. పైగా ఇది రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం. అర్ అండ్ బి మంత్రి దాడిశెట్టి రాజా ప్రాతినిధ్యం వహిస్తున్న చోటే రోడ్ల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ఇక రాష్ట్రం మొత్తమ్మీద ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లకు వివిధ విభాగాల ద్వారా రూ.2లక్షల కోట్లకు పైగా బకాయిలు పెట్టడంతో ఎన్నిసార్లు టెండర్లు పిలిచినా జలగన్న దివాలాకోరు మొఖం చూసి రోడ్లు వేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. సందు దొరికినప్పుడల్లా ప్రతిపక్షాలపై నోరేసుకుని దాడిచేయడం కాదు... కాస్త రోడ్లపై కూడా దృష్టిసారించండి దాడిశెట్టి గారూ...!!



## పరిశ్రమల కాలుష్యం నుండి కాపాడాలి:హేచరీస్ యజమానులు

పిఠాపురం నియోజకవర్గం కోనపాపపేటలో హేచరీస్ రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాకినాడ సెజ్ ప్రాంతంలో 500 రొయ్యల హేచరీలు ఉన్నాయి. దేశానికి అవసరమైన రొయ్యల సీడ్ లో 50శాతం ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నాము. రూ.50వేల కోట్ల నికర విదేశీ మారక ఆదాయాన్ని కలిగిన రొయ్యల పరిశ్రమలో మేం భాగమై ఉన్నాము. మాకు నాణ్యమైన సముద్రపు నీరు, గాలి, భూగర్భ జలాలు అవసరం. రొయ్యల హేచరీల్లో ప్రత్యక్షంగా లక్షలాది మంది ఆక్వారైతులు, వేలాది ఉద్యోగులు ఆధారపడి జీవిస్తున్నారు. సెజ్ ప్రాంతంలో నిర్మించబోయే పరిశ్రమల నుండి హేచరీలను కాపాడాలి. రొయ్యల పరిశ్రమను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.

**అనువైన వాతావరణం ఉండేలా, నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటాం**

జగన్మోహన్ రెడ్డి జే-ట్యాక్స్ విధానాల కారణంగా ఆక్వారంగం సంక్షోభంలో కూరుకుపోయింది. సీడ్, ఫీడ్, మందుల ధరలు, కరెంటు ఛార్జీలు పెంచి ఆక్వా రైతులను అప్పుల్లో ముంచుతున్నారు. టీడీపీ పాలనలో అక్వా రంగంలో రాష్ట్రాన్ని భారతదేశంలోనే మొదటిస్థానంలో నిలిపాం. ఆక్వా రైతులు, హేచరీలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాం. జోన్లతో సంబంధం లేకుండా అక్వా రైతులకు యూనిట్ కరెంటును రూ.1.50కు అందిస్తాం. మేం అధికారంలోకి వచ్చాక ఆక్వా రైతులను అన్నివిధాలా ఆదుకుంటాం. హేచరీస్ దెబ్బతినకుండా అనువైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. హేచరీలు ఉన్న ప్రాంతంలో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటాం.

## ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదు: శ్రీరాంపురం గ్రామస్తులు

పిఠాపురం నియోజకవర్గం శ్రీరాంపురం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాకినాడ సెజ్ కోసం మా గ్రామ రైతుల నుండి భూమిని సేకరించారు. సెజ్‌కు భూములిచ్చిన రైతుల్లో కొంతమందికి అన్యాయం జరిగింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక మా గ్రామానికి ఒక్క పక్కా ఇల్లు కూడారాలేదు. భూమి తీసుకున్న రైతులకు జాబ్‌కార్డులు ఇచ్చారు. కానీ నేటికీ ఈ జాబ్ కార్డులపై ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదు. అరకొరగా వచ్చిన పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వ లేదు. సెజ్‌కు భూములిచ్చిన రైతుల పిల్లలకు కాకుండా స్థానికేత రులకు ఉద్యోగాలిచ్చి అన్యాయం చేస్తున్నారు. మీరు అధికారం లోకి వచ్చాక మాకు న్యాయం చేయండి.

**జాబ్ కార్డులు పొందిన వారికి ఉద్యోగాలు ఇప్పిస్తాం**

రాష్ట్రాభివృద్ధికి ఉపకరించే ప్రధాన ప్రాజెక్టులకు భూములను త్యాగం చేసిన రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాల పై ఉంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక కాకినాడ సెజ్ ప్రాంతంలో పరిశ్రమలు రప్పించేందుకు చర్యలు తీసుకుంటాం. జాబ్ కార్డులు పొందిన వారికి ఉద్యోగాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటాం. ఇళ్లులేని ప్రతిఒక్కరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం.















# సిగ్గు లేని జగన్ పత్రిక తప్పుడు రాతలు రాస్తోంది: అచ్చెన్నాయుడు

- గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడానికి టీడీపీ ప్రభుత్వమే కారణమనడం సిగ్గుచేటు
- తప్పుడు రాతలు రాస్తే జనం ఉమ్మేస్తారు
- జలవనరులశాఖ అధికారులతో సమీక్షలు చేసి ఈ ప్రభుత్వం సాధించింది ఏమిటి?



అమరావతి: ఈ ప్రభుత్వ అసమర్థత ఏది బయటపడ్డా దాన్ని చంద్రబాబు, టీడీపీకి అంటగట్టడం జగన్ పార్టీ, ఆయన మీడియాకు అలవాటైపోయిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడానికి టీడీపీ ప్రభుత్వమే కారణం అంటూ సాక్షి పత్రికలో వచ్చిన కథనాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. జగన్ పత్రిక సాక్షి సిగ్గు విడిచేసి తప్పుడు రాతలు రాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్వహణను జగన్ ఎప్పుడో గాలికొదిలేశారని శనివారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. ప్రాజెక్టుల గేట్లు మరమ్మతులకు నోచుకోవడం లేదని రైతులు, మీడియా గగ్గోలుపెట్టినా జగన్ పట్టించుకోలేదు. గతంలోనే గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు ఒకటి ఊడింది.. ఇప్పుడు మరొకటి ఊడింది.గేట్లకు కనీసం గ్రీజ్ కూడా పెట్టడం లేదు. తిని ప్యాలెస్‌లో పడుకుని బయటకు రాకుండా,ఏ ప్రాజెక్టు ఎలా ఉందో చూడకుండా గుడ్డెద్దుచేలో పడ్డట్టు ఇంకా చంద్రబాబుపై మీ ఏడుపులు ఎందుకు.? క్యూసెక్కుకు, టీఎంసీకి తేడా తెలియని వాళ్ళను నీటిపారుదల మంత్రులను చేస్తే ఇలాంటి ఉత్పాతాలే దాపురిస్తాయి. ప్రాజెక్టుల తీరుపై అధికారులతో సమీక్షలు చేసి మీరు పీకింది ఏంటి? టీ, సమోసాలకు ఇచ్చిన ప్రాధాన్యత ఒక్క టీఎంసీ నీటిని కాపాడటంపై పెట్టండి. అసలే వర్షాలులేక ప్రాజెక్టులు నిండుకున్నాయి. ఇప్పుడు జగన్ సోమరిపోతు తనంతో గేట్లు ఊడి నీళ్లన్నీ వృథా అవుతున్నాయి. గతంలో కూడా పులిచింతల ప్రాజెక్టు రాజశేఖర్‌రెడ్డి పూర్తి చేశాదని సాక్షిలో రాశారు. కానీ గేటు కొట్టుకుపోవడానికి మాత్రం చంద్రబాబే కారణం అని రాశారు. ఇప్పుడు కూడా 2008లో రాజశేఖరరెడ్డి గుండ్లకమ్మను పూర్తి చేశారని రాశారు. కానీ గేటు కొట్టుకుపోవడానికి మాత్రం చంద్రబాబు అని రాశారు. అన్నమయ్య గేటు కొట్టుకుపోయి రెండేళ్లు అయినా సరైన మరమ్మతులు లేవు.తప్పుడు రాతలు రాస్తే ప్రజలు ఉమ్మేస్తారని జగన్ మీడియా గుర్తుంచుకోవాలి. ఇప్పటికైనా గుండ్లకమ్మ ప్రాజెక్టులో మిగిలిన గేట్లకు మరమ్మతులతో పాటు, రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టుల నిర్వహణపైనా సీఎం సమీక్షలు చేసి పనులు చేపట్టాలి. ప్రభుత్వ తీరు మారకపోతే ప్రాజెక్టుల వద్ద ఆందోళన చేపడతామని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

### ప్రాజెక్ట్‌ల నిర్వహణ గాలికొదిలేసిన

## దిక్కుమాలిన ప్రభుత్వం: లోకేష్



జగన్ ఉత్తుత్తి బటన్లు నొక్కుతూ, పాలన గాలికొదిలేసాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. ప్రజాధనం దోచి దాచుకునే బిజీలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశాడు. ప్రాజెక్టులు కొత్తవి కట్టకపోగా, ఉన్న వాటి నిర్వహణనీ పట్టించుకోలేదు. ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టేందుకు కూడా నిధులు ఇవ్వలేని దిక్కుమాలిన పాలనలో గుండ్లకమ్మ ప్రాజెక్టు రెండో గేటు విరిగిపోయింది. గతేడాది గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడో గేటు కొట్టుకుపోయింది. ప్రాజెక్ట్‌లో నీరంతా వృథాగా పోతోందని లోకేష్ అన్నారు.

## వేదికపై నుండి పంట నష్టం పరిశీలనా!

### దీన్నే పిచ్చి అంటారని జగన్‌కు లోకేష్ చురకలు




తుఫాన్ ప్రాంతాల పర్యటనకు వెళ్లిన జగన్‌రెడ్డి చేలల్లోకి దిగకుండా రోడ్డుపైనే వేదిక ఏర్పాటుచేసుకుని దానిపైనుండే పంటనష్టాన్ని పరిశీలించటంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. తుఫాన్ నష్టాలు పరిశీలనకు వెళ్లిన నీకు రెడ్‌కార్పెట్ స్వాగతాలా? కష్టాల్లో ఉన్న రైతులకు భరోసా ఇవ్వడానికి నీకు డయాస్ కావాలా? పంటలు పోయి కన్నీళ్ళతో ఉన్న రైతులను నువ్వు పరామర్శించాలంటే బారికేడ్ల అడ్డుగోడలా? దీనినే పిచ్చి అంటారు జగన్ అని లోకేష్ ఎద్దేవా చేశారు.

### మూత్ర విసర్జనలు, హత్యలు, అత్యాచారాలు

# దళితులకు జగన్‌రెడ్డి రిటర్న్ గిఫ్ట్‌లు

## వైసీపీ పాలనలో దళితులపై 6వేలకు పైగా దాడులు జరిగాయన్న జవహర్

- 28 మంది దళితుల్ని హతమార్చారు
- దళితులు కోసం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన పలు పథకాలు రద్దు చేశాడు
- పవిత్రమైన క్రైస్తవ స్ఫూర్తిని ఉల్లంఘిస్తున్నాడు

అమరావతి: ఒక పద్ధతి, పథకం ప్రకారమే జగన్ రెడ్డి,అతని ప్రభుత్వం దళితులపై దమన కాండ కొనసాగిస్తోందని టీడీపీ నాయకుడు, మాజీమంత్రి కేఎస్ జవహర్ విమర్శించారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో దళితులపై 6 వేలకు పైగా దాడులు జరిగితే, 28మందిని హత్యచేశారని, తాను అధికారంలోకి రావడానికి పాటుపడిన దళితజాతి రుణాన్ని జగన్‌రెడ్డి ఈ విధంగా తీర్చుకుంటున్నాడని జవహర్ మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి నా ఎస్సీలు అన్న ప్రతిసారీ కాస్త భయంగా అనిపిస్తుందన్నారు. ఆ మాట అంటూనే ఎన్ని దళిత కుటుంబాలను నాశనం చేయబోతున్నాడో,ఎందరు దళితుల్ని బలి తీసుకోబోతున్నాడో అనే భయం అది. తాను క్రైస్తవుడినని నమ్మించడానికి తన తల్లికి బైబిల్ ఇచ్చి దళితుల మధ్యకు పంపిన మోసకారి జగన్‌రెడ్డి. క్రైస్తవాన్ని తన స్వార్థానికి వాడుకుంటున్నాడు. పవిత్రమైన క్రైస్తవంలోని పది ఆజ్ఞల్ని జగన్ ఎప్పటికప్పుడు ధిక్కరిస్తూ, వాటికి విరుద్ధంగా వ్యవహరిస్తూ నిత్యం క్రైస్తవుల్ని మోసగిస్తున్నాడు. పొరుగువారిపై అబద్ధపు సాక్ష్యం చెప్పకూడదన్న నిబంధనకు విరుద్ధంగా చంద్రబాబుపై అబద్ధపు సాక్ష్యాలు చెప్పి జగన్‌రెడ్డి ఆయన్ని అన్యాయంగా 52 రోజులు జైల్లో ఉంచాడు. ఇలాంటివన్నీ గమనిస్తే జగన్ రెడ్డికి క్రైస్తవంపై నమ్మకం లేదని తెలుస్తోంది. ఇవన్నీ ఒకెత్తు అయితే చంద్రబాబు దళితులకోసం తీసుకొచ్చిన పథకాలు మొత్తం రద్దుచేయడం మరో ఎత్తు అని జవహర్ తప్పుబట్టారు.

### దళితుల ఆశల్ని జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశాడు

చంద్రబాబు దళితుల్ని సమాజంలో అగ్రస్థానంలో నిలపడానికి ఆర్థికంగా.. సామాజికంగా వారికి చేయూత అందిస్తూ తీసుకొచ్చిన పథకాలన్నింటినీ జగన్ అధికారంలోకి రాగానే రద్దుచేశాడు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు నిర్వీర్యం చేశాడు. ఎస్సీ కార్పొరేషన్‌ను మూడుగా విడగొట్టాడు. వాటికి నిధులు కేటాయించకుండా దళితులు తమకాళ్లపై తాము నిలబడేలా ఎలాంటి ఆర్థిక సాయం చేయకుండా మొక్కుబడిగా దళిత సంక్షేమాన్ని అమలు చేస్తున్నాడు. లిడ్ క్యాప్ విభాగాన్ని నిర్వీర్యం చేశాడు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు.. విదేశీ విద్య వంటి వాటిని రద్దుచేశాడు. దళిత ఆడబిడ్డలకు అందిందాల్సిన పెళ్లికానుక లేకుండా చేశాడు. క్రిస్మస్ కానుకను రద్దు చేశాడు. దళిత యువతను పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహించేందుకు చంద్రబాబు ఎస్సీ కార్పొరేషన్... లిడ్ క్యాప్ ద్వారా రుణాలు అందిస్తే, జగన్‌రెడ్డి నాలుగేళ్లలో ఒక్క దళితుడికి ఒక్క రూపాయి రుణం ఇచ్చింది లేదు. చంద్రబాబు దళిత యువతకు ఇన్నోవా కార్లు... జేసీబీలు.. ఇతర వాహనాలు.. వివిధ యంత్రపరికరాలు అందించి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తే, జగన్‌రెడ్డి అలాంటి పథకాలు మొత్తం ఎత్తేసి దళిత యువతను ఎందుకూ పనికిరానివారిగా చేశాడు. జగన్ రెడ్డిని నమ్మి ఎంఎస్ఎంఈలు పెట్టుకొని రుణాల కోసం ఎదురుచూస్తున్న దళిత యువత ఆశలు అడి యాసలు అయ్యాయి. భూమికొనుగోలు పథకంకింద చంద్రబాబు భూములు కొని దళితులకు పంచితే, జగన్ ఆ స్కీమ్‌ను కూడా ఎత్తేశాడు.అన్నింటికంటే ముఖ్యంగా దళిత రాజధాని..చుట్టూ రిజర్వుడ్ నియోజకవర్గాలుండే అమరావతిని నాశనం చేసి దళితుల్ని నట్టేట ముంచాడు. కోడికత్తి డ్రామాలాడి అమాయకుడైన దళితయువకుడు శ్రీనివాస్‌ను 5 ఏళ్లుగా జైల్లోనే మగ్గిపోయేలా చేశాడు. తన ధనదాహంతో కల్తీమద్యం అమ్మిస్తూ దళితుల్నే అధికంగా బలి తీసుకుంటున్నాడు. ఇసుక దోపిడీ చేస్తూ దళిత వర్గాలకు ఉపాధిలేకుండా చేసి..వారిపొట్టకొడుతూ తన ఖజానా నింపుకుంటున్నాడని జవహర్ విమర్శించారు.



### జగన్ రెడ్డి ఏనాడూ దళితుల పక్షాన మాట్లాడింది లేదు

జగన్ రెడ్డి దళితులకు చేసింది ఏమిటయ్యా అంటే వారిపై మూత్రం పోయించడం, వారిని హత్య చేయించడం, శిరోముండనాలు కానుకగా ఇవ్వడం. దళిత మహిళల్ని దారుణంగా హత్యాచారాలు చేయించాడు. దళితుల్ని వేధిస్తూ.. వారిని అవమానిస్తున్న వారిపై ఈ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. వైసీపీ వారు..జగన్ సామాజికవర్గం వారు దళితుల్ని దారుణంగా అవమానిస్తున్నా..జగన్‌రెడ్డి ఏనాడూ దళితుల పక్షాన మాట్లాడింది లేదు. దళిత యువకుడిని దారుణంగా చంపేసి,అతని శవాన్ని డోర్‌డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుని అభిమానించి అక్కున చేర్చుకున్నప్పుడే జగన్‌రెడ్డి దళితుల విషయంలో ఎలా వ్యవహరిస్తున్నాడో అర్థమైంది. నంద్యాలలో దళిత న్యాయవాది మందా విజయ్‌కుమార్‌పై దాడి, అనకాపల్లిలో, ఒంగోలులో దళితులపై దాడి.. ఇలా రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక చోట దళితులపై దాడులో.. హత్యలో.. అత్యాచారాలో జరుగుతూనే ఉన్నాయి. నూతన విద్యా విధానం ముసుగులో దళితబిడ్డలకు ప్రాథమిక విద్యను దూరం చేసిన దళిత ద్రోహి జగన్‌రెడ్డి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే జగన్‌రెడ్డి నా ఎస్సీలు..నా బీసీలు.. నా మైనారిటీలు అంటున్నాడు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులు.. రైతుకూలీల్లో ఎక్కువ మంది దళితులు.. బీసీలే ఉన్నారు. వారి కన్నీళ్లు తుడిచే చర్యలు చేపట్టకుండా ఉత్తుత్తి పర్యటనలు చేసి, ఉపన్యాసాలు ఇచ్చి జగన్‌రెడ్డి వెనక్కి వచ్చేశాడు. దళితుల్ని చంపేవారు.. వారిపై దాడిచేస్తూ.. వారిని అవమానించే వారికే జగన్ రెడ్డి పదవులు కట్టబెట్టి ప్రోత్సహిస్తున్నాడు. దళితుల్ని వేధించే అధికారుల్ని పదోన్నతులతో సత్కరిస్తున్నాడు. కచ్చులూరు బోటు ప్రమాదంపై మాట్లాడాడని దళిత ప్రజాప్రతినిధి హర్షకుమార్‌పై జగన్‌రెడ్డి తప్పుడు కేసులు పెట్టించాడు.తన అవినీతిని ప్రశ్నిస్తూ..తాను దళితులకు చేస్తున్న ద్రోహాన్ని...వంచనను ఎత్తిచూపుతున్నాడన్న అక్కసుతో మహాసేన రాజేశ్‌పై తప్పుడుకేసులు పెట్టించాడు. దళిత వ్యతిరేక విధానాలు మాను కోకుంటే, వచ్చే ఎన్నికల్లో ఆ దళితులే ఆయనకు.. వైసీపీ ప్రభుత్వానికి ఘోరీ కడతారని జవహర్ హెచ్చరించారు.

# ఓట్ల అక్రమాలపై గట్టిగా పోరాడిన తెలుగుదేశం

## నామినేషన్ల వరకు నిఘా కొనసాగించాలి

- ఇప్పటికే అక్రమాలకు సహకరించిన పలువురు అధికారులపై చర్యలు
- త్వరలో రాష్ట్రానికి మరోసారి రానున్న కేంద్ర ఎన్నికల సంఘం బృందం
- వైసీపీ శిబిరం, అక్రమార్కుల్లో గుబులు
- జనవరి 5న ఓటర్ల తుది జాబితా
- నామినేషన్ తేది వరకు కొనసాగనున్న ఓట్ల చేర్పు, తొలగొంపు
- తెదేపా నేతలు అప్రమత్తంగా ఉండాలి

కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో చేపట్టిన ప్రత్యేక ఓట్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ముసాయిదా జాబితాపై దరఖాస్తులు, అభ్యంతరాలను తీసుకునే ప్రక్రియ అక్టోబర్ 27న ప్రారంభమై, 45 రోజులపాటు కొనసాగి నిన్నటితో ముగిసింది. ఈ కాలంలో వచ్చిన అదనపు ఓట్ల చేర్పు, ఓట్ల తొలగింపులకు సంబంధించిన డిమాండ్లను రాష్ట్ర ఎన్నికల అధికార యంత్రాంగం ఈనెల 26 వరకు పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకుంటుంది. తదుపరి వచ్చేసంవత్సరం జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు.

### నేటి నుండి జరగనున్న ప్రక్రియ

నేటి నుండి ప్రతి మంగళవారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఈఆర్ఓ) వివిధ రాజకీయ పార్టీలతో సమావేశమై గడచినవారంలో సంబంధిత శాసనసభా స్థానం పరిధిలో ఫాం 6 ద్వారా అదనంగా చేర్చబడిన ఓట్లు, ఫాం 7ద్వారా తొలగించబడిన ఓట్ల వివరాలను తెలియజేస్తారు.

ప్రతి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశమై సంబంధిత లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని అన్నిశాసనసభ స్థానాల్లో అదనపు ఓట్లు, తొలగించబడిన ఓట్ల గురించి సమాచారం ఇస్తారు. ఈ సమావేశాలకు తెదేపా ప్రతినిధులు తప్పక హాజరుకావాలి.

జిల్లా కలెక్టర్, ఈఆర్ఓలు ఇచ్చిన వివరాలను తెలుగుదేశంపార్టీ ప్రత్యేకంగా రూపొందించిన టూల్స్ ద్వారా పరిశీలించుకొని కొత్త ఓట్ల చేర్పు, తొలగింపుకు సంబంధించిన అభ్యంతరాలను వచ్చే నెల జనవరి 5 తరువాత సంబంధిత అధికారులకు తెలపవలసి ఉంటుంది. ఓట్ల నమోదుకు ఫాం 6ద్వారా, ఓట్ల తొలగింపుకు ఫాం 7 ద్వారా దరఖాస్తులు చేయాలి. డబుల్ ఎంట్రీలు, మరణించినవారి ఓట్ల తొలగింపులను పరిశీలించి తగు చర్యలను జనవరి 5 తర్వాత చేపట్టాలి.

### తెదేపా పోరాటం

అర్హుడైన పౌరుని ఓటు హక్కును తొలగించినా, అనర్హులైన వారికి ఓటు హక్కు కల్పించినా అది రాజ్యాంగ ఉల్లంఘనతోపాటు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లు అవుతుంది. తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం భారీస్థాయిలో ఓట్ల అక్రమాలకు తెరతీస్తుందని గ్రహించిన తెలుగుదేశం పార్టీ అట్టి అక్రమాలను అడ్డుకోవడానికి గట్టి పోరాటం చేసింది.

ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ ప్రారంభంకాక ముందే వైసీపీ మూకల అక్రమాలను సమర్థవంతంగా అడ్డుకునేందుకు తెదేపా జాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు విస్తృతస్థాయిలో వ్యవస్థీకృత యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు. మొత్తం 26 జిల్లాలను 5 జోన్లుగా విభజించి, ప్రతి జోన్ కు ఒక ఇన్‌ఛార్జ్‌ని నియమించారు. ప్రతి పార్లమెంటు, ప్రతి అసెంబ్లీ, ప్రతి మండల స్థాయిలో ఒక్కొక్క కోఆర్డినేటర్ కు ఓట్ల జాబితా సవరణకు సంబంధించిన బాధ్యతలను అప్పగించారు. 20-25 బూత్‌లతో ఒక్కొక్క క్లస్టర్‌ను ఏర్పాటు చేసి సమన్వయ బాధ్యతలను అప్పగించారు. 5 బూత్ లతో కలిసిన ప్రతి యూనిట్ కు ఒకరిని, బూత్ కు ఒకరిని బాధ్యుడిని చేశారు. అదనంగా కుటుంబ సాధికారత సారథులు కూడా ఈ ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. ఈ విస్తృత యంత్రాంగానికి మద్దతుగా వెయ్యికి పైగా వలంటీర్లు క్షేత్రస్థాయిలో పనిచేశారు.

వివిధ స్థాయిల్లో జరిగే ఓటర్ల జాబితా సవరణ ప్రయత్నాలను నిరంతరం పర్యవేక్షించి, సమీక్షించటానికి 8 మందితో కూడిన ఒక సమన్వయ కమిటీని కూడా ఏర్పాటు చేయటం జరిగింది. సెప్టెంబర్ లో నిర్బంధానికి గురయ్యేవరకు చంద్రబాబు తరచుగా క్షేత్రస్థాయిలో చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తరచుగా ఈ విషయం గురించి వాకబు చేశారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వివిధ స్థాయిల్లోని ఇన్‌ఛార్జ్ లతో క్షేత్రస్థాయి కార్యక్రమాలను సమీక్షించారు.

తెదేపాకు చెందిన శాసనసభ్యులు, ఇన్‌ఛార్జ్ లు ఓట్ల జాబితా సవరణ ప్రాముఖ్యతను గుర్తించి వివిధ స్థాయిల్లో పార్టీ నేతలతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన ఓటర్లను కాపాడటానికి, పార్టీ మద్దతుదారులైన ఓటర్ల అక్రమ తొలగింపులకు వ్యతిరేకంగా గట్టి ప్రయత్నాలు చేశారు.

చంద్రబాబు అగ్ర నాయకులతో కలిసి ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘంతో సమావేశమై రాష్ట్రంలో వైసీపీ మూకలు చేస్తున్న అక్రమాలను వివరించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఇతర అగ్ర నాయకులు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని ఎప్పటికప్పుడు కలుస్తూ అధికార పార్టీ అక్రమాలను ఎత్తిచూపుతూ వాటిని అడ్డుకోవాల్సిందని కోరారు.

### వైసీపీలో గుబులు

ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్ర ఎన్నికల సంఘానికి చెందిన ఉన్నతాధికారుల బృందం కొంతకాలం క్రితం రాష్ట్రానికి వచ్చి ప్రధాన ఎన్నికల అధికారితో సమావేశమై, ఓట్ల జాబితా సవరణపై వచ్చిన ఆరోపణలను ప్రస్తావిస్తూ ఎన్నికల అధికారులందరూ నియమాల మేరకే పనిచేయాలని, లేకుంటే తగు చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించారు.

ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నుంచి మరో ఉన్నతస్థాయి అధికారుల బృందం ఈ నెల 22, 23 లలో రాష్ట్రంలో పర్యటించనుంది. రాష్ట్రంలో జరుగుతున్న ఓట్ల సవరణ అక్రమాలు జాతీయ స్థాయిలో ప్రచారం పొందిన నేపథ్యంలో ఆ బృందం పలు ఆరోపణలకు సంబంధించి విచారణ చేయనుంది. ముందుగా ఎవరికి తెలియనీయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా చేయనుంది. అక్రమాలకు సహకరించిన పలువురు అధికారులపై చర్యలు తీసుకున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం బృందం రాక వైసీపీ నేతలు, అధికార యంత్రాంగంలో గుబులు పుట్టించింది.

### అక్రమార్కులపై చర్యలు

వివిధ నియోజకవర్గాల్లో జరిగిన ఓట్ల అక్రమాలపై సాక్ష్యాధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ఎన్నికల యంత్రాంగానికి తెదేపా నేతలు చేసిన ఫిర్యాదుల ఫలితంగా పలువురు అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. ఇప్పటి వరకు 30 మంది బీఎల్ఓలు, ఇద్దరు ఈఆర్ఓలు, ఐదుగురు పోలీసు అధికారులు సస్పెన్షన్‌కు గురయ్యారు.

### నిఘా కొనసాగాలి

కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ లో భాగంగా దరఖాస్తులు, అభ్యంతరాలు తెలపటానికి నిన్నటితో గడువు ముగిసినా..నియమాల ప్రకారం ఓట్ల చేర్పు, తొలగింపు నామినేషన్ల తేదీ వరకు కొనసాగుతుంది. నిన్నటివరకు గట్టిగా పోరాడిన తెదేపా నాయకులు, శ్రేణులు జనవరి 5నుండి రానున్న ఎన్నికల్లో నామినేషన్లు దాఖలుచేసేవరకు ఓట్ల జాబితా సవరణపై గట్టినిఘా కొనసాగిస్తూ తగుచర్యలు చేపట్టాలని తెదేపా నాయకత్వం కోరుతోంది.

## ఇతరుల మాట ఆలకించాలి

### - సీజేఐ చంద్రచూడ్

'ఇతరుల మాట ఉపకారాల మూట' అని, వాటిని ఆలకించే శక్తి ఉండాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీ.వై.చంద్రచూడ్ హితవు పలికారు. పరిపూర్ణ వ్యక్తిత్వం సాధించుకోవాలంటే ఇతరుల మాటలను శ్రద్ధగా విని, వాటిద్వారా తగు విధంగా లాభం పొందాలని ఆయన అన్నారు.

పూణెలో ఒక విద్యాసంస్థ నిర్వహించిన కార్యక్రమంలో చంద్రచూడ్ మాట్లాడుతూ ... దురదృష్టవశాత్తూ నేటి తరం ఇతరుల మాటల్ని పట్టించుకోకుండా కేవలం అంతర్ముఖులుగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పరుల మాటలను పట్టించుకోవడం వల్ల అహం నశించి, పరిసరాలు, పరిస్థితుల పట్ల మంచి అవగాహన ఏర్పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ లక్షణంతో పలు బంధాలు, కట్టుబాట్ల నుంచి స్వేచ్ఛను పొందే అవకాశం, విస్తృత పరిధి ఏర్పడతాయని తెలిపారు. ఇతరుల మాటలు, అభిప్రాయాలు ఆలకించడంతో వారిని గౌరవించినట్టు అవుతుందని, దానివల్ల సత్సంబంధాలు ఏర్పడతాయని చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు.

కోపం, హింసాత్మక ధోరణి, అమర్యాదకర ప్రవర్తనలతో ఒక వ్యక్తి బలాబలాలు వెల్లడి కావని.. సరైన నడవడికే గుర్తింపు ఇస్తుందని.. విజయానికి సూచిక ప్రజల్లో గుర్తింపు కాదని ఒక ఉన్నత లక్ష్యాన్ని కలిగి ఉండటమని ఆయన స్పష్టం చేశారు.

ఇతరుల మాటలను ఆలకించడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తూ.. కక్షిదారుల అనుభవాల నుంచి జడ్జీలు నేర్చుకుంటారని, విద్యార్థులు అడిగే ప్రశ్నల నుంచి ఉపాధ్యాయులు నేర్చుకుంటారని, పిల్లల ఫిర్యాదుల నుంచి తల్లి దండ్రులు నేర్చుకుంటారని, రోగుల అభిప్రాయాల నుండి వైద్యులు తమ ఆలోచనలను సవరించుకుంటారని చంద్రచూడ్ తెలిపారు.

## దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్‌రెడ్డి

- ఎన్నికలు సమీపిస్తున్నా ఓటర్ల జాబితా ప్రక్షాళణ కొలిక్కి రాకపోవడానికి వైకాపానే కారణం
- టీడీపీ నేత కళావెంకట్రావు విమర్శ

అమరావతి: నియోజకవర్గాలవారీగా అధికారులకు లక్ష్యాలు విధించి మరీ టీడీపీ ఓట్ల తొలగింపులు, దొంగ ఓట్ల చేర్పులకు జగన్ రెడ్డి పాల్పడుతున్నాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కిమిడి కళావెంకట్రావు విమర్శించారు. అర్హుల ఓట్లను టార్గెట్ లు పెట్టి మరీ తొలగించడం వైసీపీ అప్రజాస్వామిక చర్యలకు నిదర్శనమని శనివారం ఒక ప్రకటనలో కళావెంకట్రావు తప్పుబట్టారు. ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి మరీ ఓట్లు తొలగిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతో తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రలేని రాత్రులు గడుపుతున్న జగన్ రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కుతూ పెద్దఎత్తున ఓట్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతున్నారు.

శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రతీ నియోజకవర్గంలో టార్గెట్ లు పెట్టి ప్రతిపక్షాల ఓట్లు తొలగించే కుట్రలకు తెరతీశారు. మరోవైపు పోలింగ్ కేంద్రాల్లో ప్రతిపక్ష ఓటర్లను ఇష్టానుసారం మార్చేశారు. ఏ బూత్‌లో చూసినా బోగస్ ఓట్లే దర్శనమిస్తున్నాయి. ఒకే కుటుంబంలోని ఓట్లు వివిధ పోలింగ్ కేంద్రాలకు మార్పు చేశారు. ఓటర్ల జాబితాలో పేర్లు తారుమారు చేశారు. ఫోటోలు ఒకేలా ఉన్నాయంటూ ఓటర్లకు నోటీసులు ఇచ్చి తొలగిస్తున్నారు. ఓటర్ల జాబితాలో ఇప్పటికీ 8.5 లక్షల అనర్హుల ఓట్లు ఉన్నాయి. డూప్లికేట్ ఓట్లు 4.30 లక్షలు, మృతుల ఓట్లు 4.20 లక్షలు ఉన్నాయి. ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రక్షాళన చేసేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు పెడుతున్నా ఫలితం లేకపోవడానికి కారణం వైకాపానే.



ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టైన ఓటు హక్కును ప్రజలకు లేకుండా చేస్తున్న వైసీపీ ప్రభుత్వ చర్యలను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలి. ఎన్నికలకు మూడు నెలలు లేని సమయంలో కూడా గంపగుత్తగా ఎన్నికల సంఘం వద్ద ఓట్ల తొలగింపునకు ఫామ్-7 లు నమోదు చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున ఒక రాజ్యాంగ సంస్థను తప్పుదోవ పట్టించడం గతంలో ఎన్నడూ చూడలేదు. అధికారపార్టీ నాయకులు తెల్ల కాగితంపై పేర్లు రాసిస్తే ఈఆర్ఓలు, డీఈఓలు ఏ విధంగా తొలగిస్తారు? జగన్ మోహన్ రెడ్డి పులివెందులలో ఒక్క రోజు నివాసం లేకపోయినా ఆయన ఓటు మాత్రం పులివెందులలోనే ఉండాలి...సామాన్యుల ఓట్లు మాత్రం తొలగించాలా? ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ఎన్నికలు సమీస్తున్న తరుణంలో వైకాపా నాయకులు అధికారులపై ఒత్తిడి చేసి ఓట్ల అక్రమాలకు పాల్పడం దుర్మార్గం. ఇప్పటికైన ఎన్నికల అధికారులు అధికార పార్టీ ప్రలోభాలకు తలొగ్గకుండా చట్టబద్ధంగా వ్యవహరించాలని కళావెంక్రట్రావు హితవు పలికారు.

## తెలంగాణ ప్రతిపక్ష నేతగా కేసీఆర్

బీఆర్ఎస్ శాసనసభా పక్ష నేతగా ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఎన్నికయ్యారు. శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన ఆ పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో కేసీఆర్‌ను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. దీంతో తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వ్యవహరించనున్నారు.



# తెలంగాణ కొత్త మంత్రుల శాఖలు

కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో సుదీర్ఘ చర్చల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిన్న మంత్రులకు శాఖలు కేటాయించారు. ఈ విషయంపై ఆయన శుక్రవారం రాత్రి ఢిల్లీలో జాతీయ సీనియర్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తో సాయంత్రం 8 గంటల నుంచి అర్ధరాత్రి వరకు మంతనాలు జరిపి తుది నిర్ణయం తీసుకున్నారు.ప్రధాన శాఖలైన శాంతిభద్రతలు (హెూం), సాధారణ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖలతోపాటు ఇతరులకు కేటాయించని శాఖలన్నింటిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన వద్దనే ఉంచుకున్నారు.

**ఇతర మంత్రుల శాఖలు**

1. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు - ఆర్థిక, విద్యుత్ శాఖలు
2. ఉత్తమకుమార్ రెడ్డి - ఇరిగేషన్, పౌరసరఫరాలు
3. కోమటి వెంకట్ రెడ్డి - రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ
4. దామోదర రాజనరసింహ - వైద్య, ఆరోగ్య శాఖ
5. పొన్నం ప్రభాకర్ - రవాణా, బీసీ సంక్షేమ శాఖ
6. పొంగులేటి శ్రీనివాస రెడ్డి -రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ
7. డాక్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు - పరిశ్రమలు, ఐటీ, శాసనసభా వ్యవహారాలు
8. తుమ్మల నాగేశ్వరరావు - వ్యవసాయం, సహకారం, చేనేత
9. కొండా సురేఖ - అడవులు, దేవాదాయం
10. అనసూయ(సీతక్క)-పంచాయతీరాజ్,మహిళా,శిశు సంక్షేమం
11. జూపల్లి కృష్ణారావు - ఎక్సైజ్ శాఖ

మంత్రులందరికీ ఒక్కొక్క ప్రధాన శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించటం గమనార్హం.

# తెలంగాణ అసెంబ్లీ 14కు వాయిదా

- **100 మంది సభ్యుల ప్రమాణ స్వీకారం**
- **సమావేశాన్ని బహిష్కరించిన బీజేపీ**

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశం తొలిరోజు ముగిసింది. శనివారం ఉదయం సభ మొదలవగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ.. కొత్త ఎమ్మెల్యేల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తరువాత ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల ప్రమాణ స్వీకారం అనంతరం మిగిలిన ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 119 మంది ఎమ్మెల్యేలకు గాను 100 మంది సభలో ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం అనంతరం ప్రొటెం స్పీకర్ సభను ఈనెల 14కు వాయిదా వేశారు.

**ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేయని మంత్రులు**

కొంత మంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేయలేదు. ఆయా కారణాలచేత ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారానికి హాజరుకాలేకపోయారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇంకా తమ ఎంపీ పదవులకు రాజీనామా చేయలేదు. దీంతో వారు ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఇక మాజీ సీఎం కేసీఆర్ గాయం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో ఆయన అసెంబ్లీకి రాలేదు. మాజీ మంత్రి కేటీఆర్‌కూడా ఆస్పత్రిలో కేసీఆర్ దగ్గరే ఉండిపోవడంతో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేక పోయారు. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పద్మారావు గౌడ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి కూడా ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేయలేదు. బీజేపీ ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీకే రాలేదు. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఉంటే అసెంబ్లీకి రామని.. ప్రమాణం చేయమని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రకటించారు. దీంతో బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు శాసనసభకు రాలేదు. ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం పూర్తికాగానే అసెంబ్లీని ఈనెల 14కు ప్రొటెం స్పీకర్ వాయిదా వేశారు.

# జగన్ అంటే మాకు అభిమానమే..

## ఆయనకూ మా మీద ఉండాలిగా: బాలినేని

ఒంగోలు: ముఖ్యమంత్రి జగన్ అంటే తనకు, తన కుమారుడికి ఎంతో అభిమానం ఉందని, అయితే తమ మీద అదే అభిమానం ఆయనకూ ఉండాలి కదా.. ఉండాలని కోరుకుంటున్నానని మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో శనివారం ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నా.. ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే ఇరిటేషన్ వస్తుందని మండిపడ్డారు. పోటీ చేస్తే ఒంగోలు నుండే పోటీ చేస్తా...మరో నియోజకవర్గానికి వెళ్లను. అందరూ కలిసి పని చేస్తానంటేనే నేను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా. ఒంగోలులో 25 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తేనే పోటీ చేస్తానని జగన్ కి చెప్పాను. నేను నీతిమంతుడినని చెప్పటం లేదు. మంత్రిగా ఉన్నప్పుడు ఎవరైనా డబ్బులు ఇస్తే తీసుకున్నా.. అంతే కానీ వెయ్యి కోట్లు సంపాదించానని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

## ప్రాజెక్టుల నిర్వహణలో జగన్‌రెడ్డి నిర్లక్ష్యం..

# ప్రజల పాలిట శాపం..!

**మొన్న పులిచింతల..నిన్న అన్నమయ్య.. నేడు గుండ్లకమ్మ.. రేపు..?**



అమరావతి, చైతన్యరథం: అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లు దాటినా ఒక్క ప్రాజెక్టునయినా కట్టలేదు సరికదా ఉన్న ప్రాజెక్టుల నిర్వహణలో కూడా సీఎం జగన్‌రెడ్డి ప్రదర్శిస్తున్న నిలువెత్తు నిర్ల క్ష్యం ప్రజలు, రైతుల పాలిట శాపంగా మారుతోం ది. తాజాగా గుండ్లకమ్మ ప్రాజెక్టులో రెండో నెంబర్ గేట్ శుక్రవారం రాత్రి కొట్టుకుపోయింది. ఏడాది క్రితమే మూడో నెంబర్ గేట్ కొట్టుకుపోయినా కుంభకర్ణుడి నిద్రలో ఉన్న జగన్‌రెడ్డి ప్రభుత్వం ఆ ప్రాజెక్ట్ నిర్వహణ చేపట్టలేదు.దీంతో మరోసారి ఆ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న రైతులు మూల్యం చెల్లించు కోవాల్సి వచ్చింది.గేటు కొట్టుకుపోవడంతో ప్రాజెక్ట్ లో ఉన్న నీళ్లన్నీ సముద్రం పాలుఅయ్యాయి. గేటు కొట్టుకుపోవడానికి ముందు రెండున్నర టీఎంసీల పైన నీరు ఉండగా ప్రస్తుతం అది టీఎంసీకే పరిమితమయ్యింది. దీంతో రైతులకు ఈఏడాది కూడా సాగునీరు అందక నష్టపోవాల్సి వస్తోంది. రెండున్నర లక్షల కోట్ల పైన బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి ప్రాజెక్టుల నిర్వహణ కోసం కనీసం 10 కోట్లు కూడా కేటాయించడం లేదు.

**గుండ్లకమ్మలో 15 గేట్లూ మార్చాలి**

గత ఏడాది అగస్టులో గుండ్లకమ్మ ప్రాజెక్ట్ మూడో నెంబర్ గేటు కొట్టుకుపోయింది. అప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ సందర్శించి ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రిపేర్లూ చేస్తామని ప్రగల్భాలు పలికారు. అప్పుడు ప్రాజెక్టును సందర్శించిన భద్రతా అధికారులు ప్రాజెక్టుకు ఉన్న 15 గేట్లూ మార్చాల్సిందేనని, అందుకు 10 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. కానీ జగన్‌రెడ్డి ప్రభుత్వం రైతుల ప్రయోజనం కోసం ఏడాది గడిచినా కేవలం 10 కోట్ల రూపాయలను కూడా కేటాయించలేకపోయింది. 15 గేట్లనూ మార్చాలని భద్రతా అధికారులు సూచించినా కేవలం ఆరు, ఏడు గేట్లను మార్చి మమా అనిపించారు. అది కూడా ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ రెండు గేట్లనయినా బిగించారు. కానీ మిగిలిన గేట్లను గాలికొదిలేశారు. దీంతో మరో గేటు విరిగిపోయింది. సాగునీరు కాస్తా సముద్రం పాలయింది. మరి ఇప్పుడు రైతులకు జరిగిన నష్టాన్ని ఎవరు పూడ్చాలి?

**పులిచింతల ప్రాజెక్టులోనూ అదే నిర్లక్ష్యం**

పులిచింతల ప్రాజెక్టు విషయంలోనూ జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇదే నిర్లక్ష్యం వహించండంతో 2021 అగస్టులో ఆప్రాజెక్టుకు చెందిన 16వ గేట్ కొట్టుకుపోయింది. ఎప్పటికప్పుడు ప్రాజెక్ట్ నిర్వహణను పర్యవేక్షించడంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమయింది. వాటి నిర్వహణకు అవసరమైన నిధులను కూడా కేటాయించడం లేదు. ఒక్కసారి పొరపాటు అయితే అనుకోవచ్చు కానీ ఈ ప్రభుత్వానికీ నిర్లక్ష్యం అనేది అలవాటుగా మారింది. పులిచింతల ప్రాజెక్టులో గేటు కొట్టుకుపోయి రెండు సంవత్సరాలు దాటినా ఇంత వరకు కొత్త గేటు అమర్చలేదు. తాత్కాలిక గేటు సహాయంతోనే ప్రాజెక్టును నడిపిస్తున్నారు. కొత్త గేటు ఏర్పాటుతో పాటు మిగిలిన అన్ని రిపేర్లకు 18కోట్లు అవసరమని తేల్చగా వాటికి పరిపాలనా అనుమతి ఇవ్వ డానికే ఏడునెలల పైన సమయం తీసుకున్నారు.

**అవినీతికి, నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం అన్నమయ్య ప్రాజెక్ట్ ప్రమాదం**

పులిచింత ప్రాజెక్టులో నిర్లక్ష్యం మరిచిపోకముందే అదే ఏడాది నవంబర్ మాసంలో అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయింది. ఈ ప్రమాదంలో దాదాపు 39మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయాశ్యులయ్యారు. ఒక్కసారిగా వరద వచ్చినందున ప్రాజెక్ట్ కొట్టుకుపోయిందని కాకమ్మ కబుర్లు చెప్పింది జగన్‌రెడ్డి ప్రభుత్వం. వాస్తవానికి అన్నమయ్య ప్రాజెక్టుకు వరద రావడం మొదలైన మూడు రోజుల తర్వాత ప్రాజెక్ట్ కట్టలు తెగిపోయాయి. ప్రాజెక్ట్ కింది పెద్ద ఎత్తున ఇసుక మాఫియా దోపిడిని కొనసాగించేందుకే వరద పెరుగుతున్నా ప్రాజెక్టులో నీటిని కిందికి వదలకుండా అలాగే ఉంచారు. దీంతో ప్రాజెక్ట్ కొట్టుకుపోయింది. ప్రజల ప్రాణాలు పోవడమే కాక ఆప్రాంత రైతులకు సాగునీరు కూడా లేకుండా పోయింది. గతంలో అన్నమయ్య ప్రాజెక్ట్ కట్టడానికి 25 ఏళ్ల సమయం పట్టింది. ఇప్పుడు కొట్టుకుపోయిన ప్రాజెక్ట్ స్థానంలో కొత్తది కట్టడానికి ఇంకెన్నాళ్లు పడుతుందో... ఇలా అన్ని ప్రాజెక్టుల్లోనూ జగన్‌రెడ్డి నిర్లక్ష్యం నిలువెత్తున కనిపిస్తోంది.

# ఎన్నికలకు రెండు నెలల ముందు జగనన్న కొత్త మోసానికి తెరలేపారు: గంటా

విశాఖపట్నం: ఏపీ ప్రభుత్వం తాజాగా గ్రూప్-2, గ్రూప్-1 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడంపై టీడీపీ సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు స్పందించారు. ఎన్నికలకు రెండు నెలల ముందు గ్రూప్-1,గ్రూప్-2 నోటిఫికేషన్ల పేరుతో జగనన్న రాష్ట్రంలో మరో కొత్త మోసానికి తెరలేపారని విమర్శించారు. చివరకు ఉద్యోగాల భర్తీని కూడా రాజకీయ ఎత్తుగడగా వాడుకుంటూ ఇష్టం వచ్చినట్టు నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారని, నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని గంటా మండిపడ్డారు.

ఎప్పుడో 2021 నాటి జాబ్ క్యాలెండర్ కింద ప్రకటించిన గ్రూప్-2 నోటిఫికేషన్ ను ఇటీవల విడుదల చేశారని ఆరోపించారు. కొన్ని నెలల కిందట ప్రకటించిన గ్రూప్-1 నోటిఫికేషన్ ను శుక్రవారం జారీ చేశారని వెల్లడించారు. మొన్నటికి మొన్న అదిగో డీఎస్సీ... ఇదిగో డీఎస్సీ అంటూ ఊదరగొట్టి నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించారని, కానీ, చివరికి ఆ ఊసే లేకుండా చేశారని గంటా ధ్వజమెత్తారు. గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 25న జరుపుతారట... గ్రూప్-1 ప్రిలిమ్స్ మార్చి 17న నిర్వహిస్తారట... ఈ రెండింటికీ మెయిన్స్ పరీక్షలు ఎన్నికల తర్వాత కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో జరుగుతాయి. ఇదంతా ఎన్నికల గిమ్మిక్కు కాక మరేమిటి జగన్ మోహన్ రెడ్డి? నిజంగా ఉద్యోగాలు భర్తీ చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే ఆరు నెలల ముందే నోటిఫికేషన్ ఇచ్చేవారు. కానీ, ఒక ప్రణాళిక లేకుండా నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికల ముందు పరీక్షలు నిర్వహిస్తామనడం నిరుద్యోగులను మోసం చేయడం కాక మరేమిటని గంటా ప్రశ్నించారు.

డిసెంబరులో నోటిఫికేషన్ ఇచ్చి ఫిబ్రవరిలో పరీక్షలు జరిపితే అభ్యర్థులు అందుకు అనుగుణంగా సబ్జెక్టుల్లో సన్నద్ధం కాగలరా? ఇంత తక్కువ సమయంలో వారు ఒత్తిడిని ఎలా ఎదుర్కోగలరు? చివరికి ఎలాగో కష్టపడి పరీక్షలకు సిద్ధమైతే, ఫిబ్రవరిలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే వారి పరిస్థితి ఏమిటి? వారి కష్టం బూడిదలో పోసిన పన్నీరేనా అంటూ గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తెలంగాణలో ఏడుగురు ప్రభుత్వ సలహాదారుల తొలగింపు**

తెలంగాణలో కేసీఆర్ హయాంలో ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన వారిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగించింది. ఏడుగురు ప్రభుత్వ సలహాదారులను తొలగిస్తూ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో సోమేశ్ కుమార్, శోభ, జీఆర్ రెడ్డి, చెన్నమనేని రమేశ్, రాజీవ్ శర్మ, అనురాగ్ శర్మ, ఏకే ఖాన్ ఉన్నారు. వీరి స్థానంలో కొత్త సలహాదారులను నియమించనున్నారు.

# 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం: రేవంత్



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకాన్ని సీఎం రేవంత్, మంత్రులు, ప్రొటెం స్పీకర్ శనివారం ప్రారంభించారు. శాసన సభ ఆవరణలో ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడకి అయినా ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సుల్లో ఇక నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్‌లను ప్రారంభించారు. రూ.10 లక్షలకు పెంచిన ఆరోగ్య శ్రీ పథకాన్ని సైతం సీఎం రేవంత్ ప్రారంభించారు. అదే విధంగా వరల్డ్ ఛాంపియన్, కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్ల చెక్‌ను రేవంత్ అందించారు.

ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణ ప్రజలకు పండగరోజన్నారు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుందన్నారు. తనది తెలంగాణ అని చెప్పుకునే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని రేవంత్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారన్నారు. ఇవాళ ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని రేవంత్ తెలిపారు.

# ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు చంద్రబాబు!

ఆపత్కాలంలో ఆదుకొన్న వారే నాయకుడు.అధికారం అనుభవించడం కోసం కాదు ప్రజల కష్టాలను అర్థం చేసుకొని తన కష్టాలుగా భావించి,భాధితులకు సరైన న్యాయం చేసి ప్రయోజన కరమైన సాయం అందించే వారే అసలైన నాయకుడు .నాయకత్వం అంటే ప్రజలను అబద్దాలతో సమ్మోహన పరిచే వాగాడంబరం కాదు. అండగా వుండటం,చేయూత,పరిహారం,భరోసా అన్నికలిసిన పేరే నారా చంద్రబాబు నాయుడు.ఎక్కడ ఏ విపత్తు సంభవించినా అది హరికేన్ తుఫాన్ అయినా,ఉత్తరాఖండ్ వరదలు అయినా,ఒరిస్సా తుఫాను భాధితులను ఆదుకోవడం అయినా,హుద్ హుద్ తుఫాను అయినా,తిత్లి తుఫాను అయినా,అకాల వర్షాల విధ్వంసం అయినా నేనున్నాను అంటూ భాధితులను ఆదుకొనేందుకు ఆగమేగాల స్పందించడం,అపత్కాలంలో ఆదుకోవడంలో చంద్రబాబును మించిన నాయకుడు లేడు.వాతావరణం సహకరించక పోయినా విపత్తు కన్నా వేగంగా స్పందించడం ఆయన తత్వం.భాధితులకు నేనున్నాను అధైర్యపడకండి ఆదుకొంటాను అంటూ వారిలో ఒక భరోసా నింపేందుకు,వారి కష్టాలు స్వయంగా చూసి సాయం అందించి అండగా నిలిచేందుకు ముందు వుంటారు చంద్రబాబు.విపత్తుల సమయంలోప్రజలను,అధికార యంత్రా%శీ%గాన్నిఅప్రమత్తం చెయ్యడం ప్రభుత్వాల బాధ్యత. అదే సమయంలో బాధితులను కలసి వారి కష్టాలను తెలుసుకొని ఓదార్చడం,అండగా ఉంటామని భరోసా ఇవ్వడం మరొక బాధ్యత .తుఫాను హెచ్చరికలు వస్తున్నప్పుడే మొదలు కావాలి ప్రభుత్వసన్నద్ధత. బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడ బోతుందని దాని ప్రభావంతో అధికంగా వర్షాలు పడే అవకాశం వుందని వాతావరణ శాఖ వారం రోజులు ముందే హెచ్చరించినా ప్రభుత్వం తుఫాను ను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కాలేదు.. విపత్తులను ఎవరూ ఆపలేరు.కానీ ప్రజలను,రైతులను అప్రమత్తంచేసి,ప్రభుత్వంసన్నద్ధంగా ఉండి ,బాధ్యతగా వ్యవహరించి ఉంటే రైతాంగానికి ఇంత నష్టం జరిగి వుండేది కాదు. గతంలో వూహించని విధంగా హుదూద్, తిత్లీ తుఫాన్లు విరుచుకు పడి విధ్వ%శీ%సం సృష్టించి నప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ప్రజలను,రైతులను అప్రమత్తం చేసి రైతులకు నష్టం అస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకొన్నదో ప్రజలు చూశారు. ఏ ప్రాంతంలో అధికంగా వర్షం పడేది,వరద ప్రభావం ఎక్కడ ఎక్కువ గా ఉంటుందో 24 గంటల ముందుగానే తెలుసుకొనే అత్యాధునిక సమాచార వ్యవస్థ అందుబాటులో వుంది నేడు. కానీ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మిచౌంగ్ తుఫాను రైతుల గడప,గడప లో విషాదం మిగిల్చింది. ముఖ్యమంత్రి రోమ్ తగల పడుతుంటే ఫిడేల్ వాయించుకొన్నట్లు వ్యవహరిస్తున్నారు. చేతికి వచ్చిన పంటలు నోటికి అందకుండా పోయ్యాయని రైతులు కన్నీరు మున్నీరవుతున్నా హృదయం లేని ప్రభుత్వం పట్టించుకోవడం లెదు.

**రైతుల పై ప్రేమతో కాదు. ఓట్ల కోసం ఒలక బోస్తున్న కపట ప్రేమ**

రాష్ట్రంలో ప్రజలెన్నుకొన్న ప్రభుత్వం వుండి కూడా రైతులను ఆదుకొనే దిక్కు లేక,రైతులు దిక్కులు చూస్తున్న సమయంలో బాధ్యత గల ప్రతిపక్షనాయకుడుగా చంద్రబాబు వారికి అండగా వుండి వారికి ధైర్యం చెప్పేందుకు, ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి రైతులను నష్ట పరిహారం ఇప్పించేందుకు తుఫానుకు కకావికలమైన గుంటూరు, బాపట్ల, మంగళగిరి, తెనాలి, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అన్నదాతలు అధైర్య పడొద్దని, మీకు అండగా, తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. తుఫానుతో జరిగిన నష్టానికి పంట నష్టపరిహారం ఇప్పించేందుకు ప్రభుత్వంపై పోరాడతానన్నారు. ఒకవేళ ఈ ప్రభుత్వం ఇవ్వకపోతే మూడు నెలల తర్వాత వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం అని రైతులకు నష్టపరిహారం ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగని రైతులు ఇంట్లో కూర్చోవడం సరికాదని, ఎక్కడికక్కడ అధికారులను, వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలను నిలదీయాలన్నారు. రైతులు కోత కొయ్యకుండా నేలనంటి కుళ్లిపోయిన,మొలకెత్తిన వరికంకులను చూపించి మా పరిస్థితి ఇంత దారుణంగా వుంది సార్ అంటూ చంద్రబాబుకు చూపించి తమ గోడు చెప్పుకుని విలపించారు.పంటలు కోల్పోయి కన్నీరు మున్నీరవుతోన్న రైతులను ఆయన ఓదార్చారు. అధికారులు, ఎమ్మెల్యేలు వచ్చారా అని ఆరా తీశారు.తర్వాత దుగ్గిరాల, తెనాలి నియోజకవర్గం నందివెలుగు గ్రామాల్లో నీళ్లలో నానుతున్న వరి పొలాలను పరిశీలించారు. తుఫాను తగ్గి పోయి మూడు రోజులు గడిచినా ముఖ్యమంత్రి తుఫాను ప్రాంతాల్లో పర్యటించలేదు. చివరికి చంద్రబాబు తుపాను బాదితుల వద్దకు వస్తున్నారని తెలిసిన సీఎం జగన్ తిరుపతి వెళ్లి అక్కడి నుంచి నేరుగా బాపట్లలో పర్యటన పెట్టుకున్నారు. అది కూడా చుట్టపు చూపుగా వచ్చి వెళ్లాడు.తుఫాను బారిన పడి సర్వం కోల్పోయి అపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నమా వద్దకు వచ్చి ఓదార్చకుండా గాలిలో చక్కర్లు కొట్టి వెళ్ళి పోయారని భాదితులు ఆవేదన చెందుతున్నారు. అది కూడా రైతుల పై ప్రేమతో కాదు.ఎన్నికలు వస్తుండటంతో ముఖ్యమంత్రికి రైతులపై ప్రేమ పుట్టు కొచ్చింది.నాలుగున్నరేళ్లుగా తుఫానులు,వరదలు వచ్చి పంటలు నాశనం అయినా,కరువులతో పంటలు ఎండి పోయినా,క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులను,ప్రజలను పరామర్శించిన దాఖలాలు లేవు. రైతులు నష్ట పోయినా వారి మొర ఆలకించే వారు కాదు.పైగా వరద ప్రాంతాల్లో పర్యటిస్తే సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందని సాకులు చెప్పేవారు.ఈ ఏడాది తీవ్రమైన కరువు ఏర్పడి పొలాలు బీడు పడిన భూములు కనిపిస్తున్నా కొంచెం కరువే వుంది అంటూ కొట్టి పారేసి కరువు మండలాలను తూ,తూ మంత్రంగా ప్రకటించారు.ఇప్పుడు తుఫానుకు నష్ట పోయిన రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చేందుకు రైతన్నా మీకు మేము వున్నాం అంటూ బయలు దేరారు.ఇది రైతుల పై ప్రేమతో కాదు.వచ్చే ఎన్నికల్లో ఓట్ల కోసం ఒలక బోస్తున్న కపట ప్రేమ.

**ఈయన ఒక చక్రవర్తి లా రెడ్ కార్పెట్ తో స్వాగతలా?**

ఈయన ఒక చక్రవర్తి లాగా నీరున్న పొలంలోకి దిగి పంటలను పరిశీలించలేదు. నష్టాన్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు .కనీసం నేల పై కాలు పెట్టకుండా, కనీసం పొలం గట్టు కైనా వెళ్లకుండా జాతీయ రహదారి పై నుంచే పంట నష్టాన్ని పరిశీలించడానికి వీలుగా ప్రత్యేక టెంట్లు,వేదికలు ఏర్పాటు చేశారు. రైతుల సమస్యలను అలకించిందీ లేదు.తుఫాను బాధితులను పరామర్శించడానికి వచ్చిన ముఖ్యమంత్రి హెలిప్యాడ్‌లో రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలకడం సిగ్గుచేటు.ఒక పక్కన రైతుల కష్టం నీళ్ళలో కుళ్లిపోతుంటే జగన్ రెడ్డి కి రెడ్ కార్పెట్ తో స్వాగతం పలకడం ఏమిటి? ఈయన ఏమన్నా చక్రవర్తి గా భావిస్తున్నారా ? ఎంపిక చేసిన రైతులనే ముఖ్యమంత్రి వద్దకు పంపారు. రైతుల పరామర్శకు వచ్చి కూడా రాజకీయ ప్రసంగాలు చెయ్యడం సిగ్గు చేటు.అంతకు ఆయనకు చేతనైంది కూడా లేదు. అడుగడుగునా బ్యారికేడ్లు,ఎటు చూసినా పోలీసులే,అడుగడుగునా ఆంక్షలే, గోడు వెళ్లబోసుకుందామని వచ్చిన రైతులకూ నిరాశే. కొన్ని మీడియా సంస్థలపై ఎప్పటి లాగానే విషం కక్కారు. మొక్కుబడిగా వచ్చారు వెళ్లారు తప్పితే సర్వస్వం కోల్పోయిన అన్నదాతలకు భరోసా ఇచ్చే ప్రయత్నం లేదు.తుఫాన్‌తో అతలాకుతలమైన తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం కోట, వాకాడు మండలంలో ముఖ్యమంత్రి పర్యటించినా కానీ, ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం ఏమాత్రం చేయలేదు. తాను ఏమి చెప్పాలనుకున్నారో అదే చెప్పేశారు. బారికేడ్ల అవతల నుంచి బాధిత రైతుల అర్జీలు తీసుకుని వారి మొర ఆలకించకుండానే సరే,సరే అంటూ వెళ్లిపోయారు.తమగోడు వినే ఓపిక లేనప్పుడు ఎందుకొచ్చినట్టు అంటూ సీఎం జగన్ పర్యటనపై స్థానిక గ్రామాల ప్రజలు మండిపడ్డారు.రైతులు తమ బాధలు చెప్పుకొనే అవకాశం ఇవ్వలేదు. మొక్కుబడిగా వచ్చి వెళ్లారు. బాధ్యత లేని ముఖ్యమంత్రి ఉంటే అలానే ఉంటారని అనడానికి ఇదొక ఉదాహరణ.ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు రైతులు, దెబ్బతిన్న పంటలు తదితర వాటికి ఇచ్చే నష్టపరిహారాన్ని సీఎం జగన్ భారీగా తగ్గించారు. తెలుగుదేశం హయాంలో వరికి నష్టపరిహారం హెక్టారుకు రూ.20 వేలు ఇవ్వగా, నేడు దానిని రూ.15 వేలకు తగ్గించారు. జగన్‌కు బంగాళ దుంపలు, ఉల్లిగడ్డలకు తేడా తెలియదని చంద్రబాబు ఎద్దేవా చేశారు. 'బాపట్ల సభలో ఆయన పొటాటో అంటే ఏమిటని అడగడం శోచనీయం. తెలియకపోతే కనీసం నేర్చుకోవాలి. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాల్సి వుంది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మాత్రమే రైతులు నష్టపోయారు. పంట చివర్లో తడికి నీరందక పంట కోతలు ఆలస్యమవడం, ముందస్తు జాగ్రత్తగా రైతులకు గోతాలు, పట్టాలు సరఫరా చేయకపోవడం, ఆర్బీకే అధికారులు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనకపోవడం వల్లే నష్టాలను రైతులు చవిచూడాల్సి వచ్చింది. అరటి, పసుపు, మిర్చి ,వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు , వరి రైతులకు ఎకరాకు రూ.30వేలు మెట్ట పంటలకు ఎకరానికి రైతుకు రూ.40వేల చొప్పున పరిహారం ఇచ్చి ఆదుకోవాలి ప్రభుత్వం.

**విపత్తులు ఎదుర్కోవడంలో సమర్ధుడు**

ఏది ఏమైనా విపత్తు సమయంలో బాధితులను ఆపత్కాలంలో ఆపద్బాంధవుడిలా ఆదుకోవడంలో చంద్రబాబు ముందుంటారు.2014 లో హుదూద్ తుఫాన్ సృష్టించిన విలయానికి విశాఖ నగరం విలవిలలాడింది. సమస్త వ్యవస్థలు నేలమట్టం అయ్యాయి.వేల ఎకరాల్లో పంటలు నాశనం అయ్యాయి.హుదూద్ తుఫాన్ తీరం దాటి,దాటక ముందే వాతావరణం సహకరించకపోయినా,రహదారులు సరిగ్గా లేకపోయినా ఇప్పుడు వెళ్ళడం కష్టం అని,అధికారులు భద్రతా సిబ్బంది వారించినా వినకుండా నా ప్రజలు కష్టాల్లో ఉంటే నేను ఇంట్లో ఉంటానా అంటూ విజయవాడ వెళ్ళి రాజమండ్రి మీదుగా తుఫాను మధ్యలోనే తుఫాను కన్నా వేగంగా స్పందించి తెల్లవారిపాటికి విశాఖ వీధుల్లో జనం మధ్య నిలిచారు.చంద్రబాబు అర్ధరాత్రి వరకు ఒక యంత్రం లా 10 రోజులు పాటు శ్రమించి కకావికల మైన విశాఖను,బాధితులను ఆదుకొన్న విధానం ఎంత చెప్పుకున్నా తక్కువే. నిరంతరం శ్రమించి,విశాఖ నగరాన్ని మామూలు స్థితికి తెచ్చారు. రాష్ట్రంలో ఏ విపత్తు వచ్చినా ఆగమేఘాల మీద స్పందించి సమర్ధవంతంగా, సర్వసన్నద్ధంగా ఎదుర్కొనే సత్తా ఉన్న చంద్రబాబుకు తర్వాత తిత్లీ రూపంలో మరో అతిపెద్ద సవాల్ విసిరింది.అప్పుడు కూడా తీవ్ర తిత్లీ తుఫాన్ ఎదుర్కునేందుకు అదే రీతిలో స్పందించారు. నేనున్నాను అధైర్య పడకండి ఆదుకుంటాను అంటూ వారిలో భరోసా నింపేందుకు,వారి కష్టాలు స్వయంగా చూసి అండగా నిలిచేందుకు తుఫాను తీవ్రత తగ్గక ముందే శ్రీకాకుళం జిల్లాలో వాలి పోయారు. ప్రజల దగ్గరకు వద్దకు మోకాలి లోతు నీళ్ళల్లో నడుస్తూవెళ్ళి ప్రజల పడుతున్నభాదల్ని ప్రత్యక్షంగా చూచారు ఆదుకుంటాను, అధైర్యపడకండి అంటూ అదికార యంత్రాంగాన్ని,15మంది మంత్రులను జిల్లాకు రప్పించి విపత్తును సవాలుగా స్వీకరించాలని,అధికార యంత్రాంగం అంతా ఉక్కు సంకల్పంతో పనిచేసి ప్రజలకు అందగా నిలవాలని దిశా నిర్దేశం చేశారు చంద్రబాబు.36 వేల విద్యుత్తు స్తంభాలు నేలమట్టం అయితే వారం రోజుల్లో పునరుద్ధరించారు. అందుకే ఆపత్కాలంలో ఆదుకోవడంలో చంద్రబాబును మించిన నాయకుడు లేడని ప్రత్యర్థులు సైతం అంగీకరిస్తారు.

# యువగళంతో టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

**- పిఠాపురం, తునిలో యువగళం ఏర్పాట్లు పర్యవేక్షించిన ప్రత్తిపాటి**



**తుని (చైతన్యరథం):** భారీ జనసందోహం మధ్య వడివడిగా లక్ష్యం వైపు సాగిపోతున్న టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజం, ఉత్సాహం నింపుతోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాష్ట్రంలో మరో 3 నెలల్లోనే జగన్ పాలనకు ఎండ్‌కార్డ్ పడబోతోందని, ఆ దిశగా రానున్న అసెంబ్లీ ఎన్నికలకు నాయకుల్ని ఏకం చేయడం, శ్రేణుల్లో సమరోత్సాహం నింపడంలో యువగళం ద్వారా లోకేశ్ తనదైన ముద్ర వేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఒకవైపు ఆప్యాయంగా పలకరింపులు.. మరోవైపు భవితకు భరోసానిస్తూ.. తమ కష్టాలు చెప్పుకుంటున్న అభాగ్యులకు అభయమిస్తూ లోకేశ్ పాదయాత్ర అటు టీడీపీ శ్రేణులను.. ఇటు జనంలో నూతనోత్సాహాన్ని నింపుతోందని ప్రత్తిపాటి అన్నారు. మిగ్‌జాం తుపాను కారణంగా ఈ నెల 4న తాత్కాలికంగా ఆగినచోట నుంచి లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభించారు. దారిపొడవునా బారులు తీరిన పార్టీ అభిమానులు, కార్యకర్తల నినాదాల మధ్య పిఠాపురం నియోజకవర్గం కొత్తపల్లి మండలం శీలంవారిపాకల వద్ద నుంచి మొదలైన పాదయాత్ర తుని నియోజక వర్గం కొత్తపాకల వరకు కొనసాగింది. తొండంగి మండలం కడారిపేట వద్ద తుని నియోజకవర్గంలోకి యువగళం పాదయాత్ర ప్రవేశించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జోన్-2 ఇన్‌ఛార్జిగా పిఠాపురం, తుని నియోజకవర్గాల్లో యువగళం రూట్, ఏర్పాట్లను ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షించారు. కోనపాపపేటలో మత్స్యకారులు, శ్రీరాంపురంలో ఎస్సీ సామాజిక వర్గీయులతో సమావేశ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాకినాడ సెజ్ బాధిత రైతులతో లోకేశ్ నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలోనూ ప్రత్తిపాటి పాల్గొన్నారు. బుచ్చయ్యపేట కూడలిలో సమావేశం, వాకదారిపేట కూడలిలో మాటామంతీ, కొత్తపాకల వద్ద ఆక్వా రైతులతో లోకేశ్ సమావేశ ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి కుప్పం నుంచి మొదలు పెట్టిన యువగళానికి ఇప్పటికే అన్నివర్గాల నుంచి అపూర్వమైన స్పందన వస్తోంది. ఈ నెల 17న తల పెట్టిన ముగింపుసభ నాటికి ఈ యాత్ర ప్రభావంతో ప్రత్యర్థుల రాజకీయ పునాదుల కదలడం ఖాయంగా కనిపిస్తోందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# ధర్మవరం నుంచి టీడీపీ విజయపరంపర మొదలవుతుంది

- చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలన్న కసి ప్రజల్లో ఉంది
- గతంలో కొందరు చేసిన తప్పులు రిపీట్ కానివ్వం
- వైసీపీ పాలనతో అన్ని వర్గాలు విసిగిపోయాయి
- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయ పరంపర ధర్మవరం నుంచి మొదలవుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ -భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. అలాగే టీడీపీ మినీ మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలు అందజేశారు. ఆరు పథకాల వలన ఏ ఇంట ఎవరికి ఎలాంటి పథకాలు వస్తాయి.. వాటి వలన కలిగే లబ్ధి గురించి వివరించారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలంతా విసిగిపోయారన్నారు. ఎక్కడ చూసినా ప్రభుత్వ విధానాలను తప్పుబడుతున్నారన్నారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అంతా ఈ ప్రభుత్వ బాధితులుగా మారారన్నారు. ఎక్కడ చూసినా చంద్రబాబు మళ్లీ ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతారా అని ఎదురు చూస్తున్నారన్నారు. గతంలో ఇక్కడ కొందరు నేతలు చేసిన తప్పులు రిపీట్ కానివ్వమన్నారు. కార్యకర్తలకు, నాయకులకు కచ్చితంగా అండగా ఉంటామన్నారు. కష్టకాలంలో గంటాపురం గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీ వెంటే ఉన్నారని.. ఇది తాను ఎప్పటికీ మర్చిపోనన్నారు. వైసీపీ, ఇతర పార్టీల నాయకుల వలన మీకు కల్గిన ఇబ్బందులను తాను మర్చిపోలేదని.. కచ్చితంగా ప్రతి ఒకదానికి సమాధానం ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## బన్నూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాండ్ర శివానందరెడ్డి

నంద్యాల (చైతన్యరథం) : జూపాడుబంగ్లా మండలం బన్నూరు గ్రామంలో నాయకులు అశోక్ రెడ్డి, పరమేశ్వరరెడ్డిల అధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి ప్రజావేదిక కార్యక్రమంలో ప్రసంగిస్తూ తెలుగుదేశం పార్టీ మినీ మానిఫెస్టో గురించి వివరించారు. మాండ్ర శివానందరెడ్డిగారు మాట్లాడుతూ.. మ్యానిఫెస్టోలో మహాశక్తి క్రింద ఆడబిడ్డనిధి పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు, దీపం పథకం క్రింద సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితం, తల్లికి వందనం పథకం క్రింద బడికివెళ్లే పిల్లలు ఎంతమంది ఉంటే ఎంతమందికి ఒక్కొక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం క్రింద రైతుకు సంవత్సరానికి 20000 రూపాయలు, యువగలం క్రింద 20 లక్షల ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి క్రింద నెలకు 3000 రూపాయలు, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, బీసిలకు రక్షణ చట్టం అమలవుతుంది అని ప్రజలకు వివరించారు.



## ప్రకాష్ రెడ్డి.. దొంగ ఓట్ల మీద ఆపు ఈ నాటకాలు



- మేము చెబుతున్నది దొంగ ఓట్లు తొలగించమనే
- నీ స్వగ్రామం నుంచి మొదలు పెడదామని చెప్పాను
- డబుల్ ఓట్లపై విచారణ చేసి ఒకరికి ఒక్క ఓటు మాత్రమే ఉంచాలి
- ఆధార్ కార్డు మార్ఫింగ్ ద్వారా నువ్వు చేస్తున్నవన్నీ బయటపెడతాం
- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): దొంగ ఓట్ల విషయంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేస్తున్న నాటకాలు అపాలని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీ వారివి డబల్ ఓట్లు ఉన్నాయంటూ ఆయన చేస్తున్న ఆరోపణల మీద తీవ్రంగా స్పందించారు. తాను గతంలోనే చెప్పానని డబుల్, దొంగ ఓట్ల మీద విచారణ మీ గ్రామం నుంచి మీ ఇంటి నుంచే ప్రారంభిద్దామని సవాల్ విసిరానని గుర్తు చేశారు వాటిపై స్పందించకుండా రోజుకో కొత్తరకం నాటకం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కనగానపల్లిలో ఆమె 3వ రోజు పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. టిడిపి అధినేత చంద్రబాబు అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని సూపర్ సిక్స్ పథకాలు తీసుకొచ్చారని ఇప్పటికే వీటిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తో పాటు వారి అనుకూల పత్రికలో వచ్చిన వాటి మీద ఆమె తీవ్రంగా స్పందించారు.

ప్రకాష్ రెడ్డి చదువుకున్న వ్యక్తిగా చెప్పుకుంటూ ఉంటారని కానీ దొంగ ఓట్లు విషయంలో ఆయన మాట్లాడుతున్న మాటలు చూస్తే నటిస్తున్నారా లేక అర్థం కాక మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వారివైనా లేక వైసీపీకి చెందిన వారి వైన చాలా చోట్ల రెండు ఓట్లు ఉంటాయని వీటి విషయంలో ఓటర్ అభిప్రాయం తెలుసుకున్న తర్వాత ఒకచోట మాత్రమే ఉంచాలన్నది మా డిమాండ్ అని స్పష్టం చేశారు. అలా కాకుండా వైసిపి నాయకులు బిఎల్వోల ద్వారా టిడిపి సానుభూతిపరుల ఓట్లు ఇష్టానుసారంగా తొలగిస్తున్నారని ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న పని అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్ పర్మిషన్ లేకుండా రెండు చోట్ల ఓట్లు ఎలా తొలగిస్తారని ఆమె నిలదీశారు. మీ స్వగ్రామం తోపుదుర్తి గ్రామంలో 380 ఓట్లు వేరే ప్రాంతం వారి ఉన్నాయని అవి ఎక్కడి నుంచి వచ్చాయని ఆమె నిలదీశారు. అలాగే మీ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యుల మీద రెండేసి ఓట్లు ఉన్నాయని వాటి మీద స్పందించకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. దొంగ ఓట్లు ఉంటే ఏ పార్టీ వారివైనా తొలగించాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. మీకు సంబంధించిన కొంతమంది యువకుల ద్వారా ఆధార్ కార్డులు మార్ఫింగ్ చేసి 18 ఏళ్లు నిండకుండానే మీకు అనుకూలంగా ఉన్న వారి ఓట్లను ఎలా చేరుస్తున్నారో మాకు సమాచారం ఉందన్నారు. ఈ వివరాలన్నింటినీ త్వరలోనే బయటపెడతానని పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆధార్ కార్డు మార్ఫింగ్ అన్నది ఎంత పెద్ద నేరమో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. నిజాయితీ ఉంటే ఇప్పటికైనా నకిలీ ఓట్ల మీద విచారణకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు.

# గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకొని గ్రామ వికాస పత్రాన్ని సిద్ధం చేసిన వై.వి.బి

- గ్రామాల అభివృద్ధి, సర్పంచుల నిధులు, విధులు సమస్యలకు కృషి
- టీడీపీ అధినేత దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారం కొరకు



కడప (చైతన్యరథం): గ్రామ సభలో పాల్గొని గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకొని గ్రామ వికాస పత్రాన్ని వై.వి.బి రాజేంద్రప్రసాద్ సిద్ధం చేశారు. కడప జిల్లా,పెండ్లి మర్రి మండలం, చెర్లోపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ సంగటి గంగిరెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి గ్రామ సభలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యవర్గ ప్రతినిధి బృందంతో కలిసి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. నేడు రాష్ట్రంలో సర్పంచ్లకు నిధులు లేక అధికారాలు లేక పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయి అభివృద్ధి నిలిచిపోయి నందున గ్రామ సభలో పాల్గొన్న ఆ గ్రామ ప్రజలతో చర్చించి ఆ గ్రామంలో ఉండే సమస్యలు తెలుసుకొని గ్రామ వికాస పత్రంలో ఆ సమస్యలన్నింటిని రికార్డ్ చేసి ఆ వివరాలన్నింటినీ త్వరలో జరగబోయే సర్పంచుల సదస్సుకి హాజరవుతున్నటువంటి మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడుకి అందజేసి భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కొరకు సర్పంచ్ల నిధులు, విధులు అధికారుల కొరకు వారి దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. ఇదే విధంగా రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీ సర్పంచులు అందరూ గ్రామసభలు నిర్వహించి గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకుని గ్రామ వికాస పత్రాన్ని సిద్ధం చేయాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు.

# ఎన్నికల్లో ఎదురు తిరిగిన వారిపై ఎదురు దాడి చేసేందుకే 27 యాక్ట్ జీవో జారీ

- మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



రాజంపేట (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో ఓటమిని చవిచూస్తామని భయంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 27 యాక్ట్ చీకటి జీవోను రాత్రికి రాత్రే జారీ చేశారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు దుయ్యబట్టారు. రాజంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం(బత్యాల భవన్) లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జుడిషియల్ పవర్స్ లేకుండా 27 అక్ట్ ను మంజూరు చేయడం దారుణమన్నారు. ఈ జీవో మొత్తం వైసీపీ స్వలాభాల కోసమే చేశారని ఆరోపించారు. సాధారణంగా భూములు విషయంలో అన్నదమ్ముల మధ్య గాని కుటుంబ సభ్యుల మధ్య గాని అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవచ్చునని తెలిపారు. కానీ ఈ 27 అక్ట్ జీవోలో కేవలం డిప్యూటీ తాసిల్దార్లకు ఫుల్ పవర్ స్ ఇచ్చి కోర్టుకు న్యాయవాదులు, బాధితులు అప్పిలేట్ చేసుకునే వీలు లేకుండా చేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఎవరైనా వైసిపి కి ఎదురు చెప్పితే అటువంటి వారి భూములను ఏకంగా వేరే వాళ్ళ పేరుతో మార్పు చేసి బెదిరించేందుకు ఈ యాక్టును తీసుకొచ్చారని తెలిపారు. కావున వెంటనే ఈ 27 యాక్ట్ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ ఎన్నికల అప్పుడు కూడా ఎలక్షన్ కమిషన్ కు పవర్ లేకుండా కేవలం పోలీసులకు పవర్ ఇచ్చి ఏకగ్రీవాలు చేసుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం వచ్చే ఎన్నికల్లో కూడా అదేవిధంగా చేసేందుకు జుడిషియల్ కు పవర్ లేకుండా చేసి ఈ యాక్టును తీసుకొచ్చారని విమర్శించారు. మీరు ఎన్ని జీవోలు తీసుకొచ్చి ఓటర్లను భయపెట్టిన వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఇలాంటి పిచ్చి జీవోలు అన్నింటిని మా నాయకుడు కాబోయే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి చెప్పి రద్దు చేయించి చెత్త బుట్టలో వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

### ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని

# ఆచరించడమే ప్రజా ప్రతినిధిగా మన బాధ్యత

- విజయవాడ పార్లమెంట్ పరిధిలోని పలు నియోజకవర్గాల్లో తీవ్ర మంచినీటి ఎద్దడి
- ప్రతి గ్రామానికో ఓ వాటర్ ట్యాంకును అందజేస్తున్న ఎంపీ కేశినేని నాని
- నిరంతరం ప్రజాసేవకై పనిచేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నానని వెల్లడి



విజయవాడ (చైతన్యరథం): "పార్లమెంటు పరిధిలో మంచినీటి ఎద్దడి ఉండడంతో ప్రతి గ్రామానికి ఓ వాటర్ ట్యాంక్‌ను తన సొంత ఖర్చులతో ఇచ్చే బాధ్యతను తీసుకున్నాను. ఇప్పటికే 120 గ్రామాలకు వాటర్ ట్యాంకర్లు అందించడం జరిగింది. ఫిబ్రవరికి నీటి ఎద్దడి మొదలవుతుంది కాబట్టి మిగిలిన 160 గ్రామాలకు కూడా జనవరిలోగా వాటర్ ట్యాంకర్లు అందజేస్తాం. నిరంతరం ప్రజాసేవకై పనిచేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాను." అని టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని నాని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో వాటర్ ట్యాంకర్ లు, హెడ్ ట్యాంకులకు రూ.13 కోట్లు కేటాయించి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మైలవరం నియోజకవర్గంలోని మద్దులపర్వ, అన్నెరావుపేట, రెడ్డిగూడెం, కూనపరాజుపర్వ, రంగాపురం, మైలవరం, పొందుగుల, పుల్లూరు, కె.తాడేపల్లి, జక్కంపూడి, గొల్లపూడి, రాయనపాడు గ్రామాల ప్రజల త్రాగునీటి ట్యాంకర్లు అందించినట్లు కేశినేని నాని తెలిపారు.

**ప్రకృతి విపత్తుకు మానవ తప్పిదం తోడైంది... కాబట్టే భారీగా పంట నష్టం**

మిచౌంగ్ తుపాను మన రాష్ట్ర రైతాంగ జీవితాలను అతలాకుతలం చేసిందని, వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, అరటి, బొప్పాయి, మామిడి పంట సహా అన్ని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఎంపీ కేశినేని నాని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలో మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో వేల ఎకరాలలో పంట దెబ్బతిందన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.40 వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రకృతి విపత్తుకు మానవ తప్పిదం తోడుకావడంతోనే నష్టం భారీగా ఉందన్నారు. తుపాను హెచ్చరికలు ఉన్నా ప్రభుత్వం కనీసం లక్ష్యపెట్టలేదని, రైతులను ఏమాత్రం అప్రమత్తం చేయలేదన్నారు. హుద్ హుద్, తిత్లి తుఫానుల సమయంలో జనజీవనం సాధారణ స్థితికి వచ్చేవరకు చంద్రబాబు ప్రజల మధ్య ఉండి రాత్రి బస్సులో బస చేసి వారికి ధైర్యం కల్పించారని అన్నారు. రాష్ట్రంలో తుపాను సృష్టించి అపార నష్టాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని, వీలైనంత సాయం చేయాలని అభ్యర్థించడం జరిగిందని నాని తెలిపారు. తుపాను బాధితులను, రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను ఆదుకుంటామని కేశినేని నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎవరి జీవితాలతో ఆడుకోబోతున్నారు జగన్?

- నాలుగున్నరేళ్లగా నిరుద్యోగుల్ని మోసం చేసి ఎన్నికల వేళ యువత ఓట్లకు గాలం
- అడుగుదాం ఆంధ్ర - ఇది ఉద్యోగాల వేట - నిరుద్యోగుల మాట అంటూ గుంటూరులో తెలుగుయువత వినూత్న నిరసన
- ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి కేటాయించిన 12 కోట్ల రూపాయల బడ్జెట్‌తో నిరుద్యోగ భృతి ఇవ్వచ్చు



గుంటూరు (చైతన్యరథం): "అడుగుదాం ఆంధ్ర – ఇది ఉద్యోగాల వేట – నిరుద్యోగుల మాట" పేరుతో తెలుగుయువత ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ మరియు ఖాళీ పోస్టుల భర్తీ డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో గుంటూరులోని ఉపాధి కార్యాలయం ఎదుట తెలుగుయువత వినూత్న రీతిలో నిరసన చేపట్టింది. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలైన జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీలు, రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టుల భర్తీ చేయకుండా నాలుగున్నరేళ్లుగా నిరుద్యోగులను మోసం చేసి... మరో వందరోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో యువత ఓట్ల కోసం గాలం వేసేందుకు "ఆడుదాం ఆంధ్ర – ఇది అందరి ఆట" పేరుతో ఎన్నికల ప్రచార్భాటానికి తెర తీశారని సాయికృష్ణ మండిపడ్డారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎవరి జీవితాలతో ఆడుకోబోతున్నారు? నిరుద్యోగయువత జీవితాలతోనా..? అధికారంలోకి రాకముందు యువభేరీలలో రాష్ట్రంలో వివిధ శాఖల్లో 2.36 లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని అన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్లు, మెగా డీఎస్సీలు మెదలు వంచి తెస్తామన్న ప్రత్యేకహోదా అంటూ నాడు మోసం చేసి నేడు ఆటలు ఆడుకుందాం అంటూ 100 రోజుల్లో ఎన్నికలు ఉన్న తరుణంలో మరోసారి మోసానికి తెర లేపారన్నారు. గడచిన నాలుగేళ్ళ కాలంలో ఆంధ్రప్రదేశ్లో ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలురాక ఇంట్లో వారికి భారమై 1345 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారని, కేవలం 2019లో 214మంది, 2020లో 358మంది, 2021లో 409మంది, 2022లో 364మంది బలవన్మరణాలు చెందితే వైసీపీ ప్రభుత్వం చేసిన నోటిఫికేషన్ల జాప్యం కారణంగా సుమారు 50,000 మంది వయోపరిమితి కోల్పోయారన్నారు. పెట్టుబడులు తీసుకురావటం, పరిశ్రమలు స్థాపన, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన వంటి వాటి పైన శ్రద్ధ చూపకుండా ఆడుదాం ఆంధ్ర పేరుతో ఆట వస్తువులపై ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించుకొంటూ కేవలం ఎన్నికల ప్రచార ఆర్భాటాలకోసం సచివాలయాల సిబ్బందితో ఇంటికొకరు ఆడాల్సిందే లేకుంటే చూడాల్సిందే అంటూ పాల్గొనాలని ప్రజానీకానికి హుకుం జారీ చేయడం దుర్మార్గమన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి కేటాయించిన 12 కోట్ల రూపాయల బడ్జెట్‌తో నిరుద్యోగ భృతి ఇవ్వచ్చు..ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి కేటాయించిన 12 కోట్ల రూపాయల బడ్జెట్ తో మీరు చేసిన నోటిఫికేషన్ల జాప్యం వల్ల రాష్ట్రంలో వయోపరిమితి కోల్పోయిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వచ్చు లేదా రాష్ట్రంలో గ్రంథాలయాలకు కొత్త పుస్తకాలు మౌలిక వసతులతో అభివృద్ధి చేయొచ్చు కదా ..! పీవి సింధు, అంబటి రాయుడు లాంటి వారికి డబ్బు లిచ్చి ఈ ఆటల పోటీలకోసం వెచ్చించే ప్రమోషన్ ఖర్చులతో మరియు ముఖ్యమంత్రి జగన్ ఫొటోలతో ముద్రించిన టీ షర్టులు, క్యాపులు, లోదుస్తులకు పెట్టిన ఖర్చుతో రాష్ట్రంలో వివిధ నగరాలలో అధ్వానంగా మారిన శిధిలావస్థలకు చేరిన స్టేడియాలను బాగు చేయవచ్చు అన్నారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్. ఫిరోజ్ మాట్లాడుతూ... యువత ఆటలపోటీలతో ఫిట్నెస్ పొందుతారు అందుకే ఆడుదాం ఆంధ్ర అంటున్నారే... గత నాలుగున్నర ఏళ్లుగా ఎందుకు ఇటువంటి పోటీలు పెట్టలేదు. సాధారణంగా వేసవి కాలంలో పెట్టాల్సిన పోటీలు యువత, విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఇప్పుడే ఎందుకు పెడుతున్నారో రాష్ట్ర ప్రజానీకానికి సమాధానం చెప్పాలి. ఎన్నికల ముందే యువతలో నైపుణ్యం అనేది ఉంటుందని వైకాపాకు గుర్తుకొచ్చిందా.? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.

## హైకోర్టులో మన్నవ సుబ్బారావుకు ఊరట



గుంటూరు (చైతన్యరథం): ఇటీవల చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచిన సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా గుంటూరులో జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు దంపతులపై గుంటూరు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల నమోదుకు ముందే పాస్ పోర్ట్ రెన్యువల్ కు అయన దరఖాస్తు చేయగా.. కేసులు సాకుగా చూపి అధికారులు పాస్ పోర్ట్ రెన్యువల్ ను తిరస్కరించారు. తన పాస్ పోర్ట్ రెన్యువల్ కోసం మన్నవ సుబ్బారావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు ఎఫ్ఆర్ఐ దశలో ఉన్నప్పుడు పాస్ పోర్ట్ రెన్యువల్ నిలుపుదల ఎలా చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. పాస్ పార్ట్ రెన్యువల్ కు ఈ ఎఫ్ఐఆర్ అడ్డంకి కాదని, తక్షణమే పాస్ పోర్ట్ ను రెన్యువల్ చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో అడ్వకేట్ వెంకట దుర్గారావు వాదనలు వినిపించారు.

# రాజధాని చెప్పలేని స్థితిలో జగన్‌మోహన్‌రెడ్డి



- ఉల్లిగడ్డకు, బంగాళ దుంపకు తేడా తెలియని ముఖ్యమంత్రి
- తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ తూర్పు (చైతన్యరథం): ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న తర్వాత కూడా రాష్ట్రానికి రాజధాని ఏదీ అనేది స్పష్టంగా చెప్పలేని స్థితిలో ఉన్నాడని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. శనివారం ఉదయం తూర్పు నియోకవర్గ పరిధిలోని 14వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. డివిజన్‌లోని జనసేన నాయకులతో కలిసి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఇంటింటికీ వెళ్ళి భవిష్యత్తుకు గ్యారంటీ పేరులో ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోగా రాష్ట్రాన్ని తిరోగమనం దిశగా పయనిస్తోందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి వెళ్ళిన దేవినేని అవినాష్‌ను శభాష్ అని పొగడడం, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంటిపై దాడికి వెళ్ళిన జోగి రమేష్‌కు మంత్రి పదవి ఇచ్చారని, అంబటి రాంబాబు వీడియోల ద్వారా అడ్డంగా దొరికిపోవడంతో ఆయనకు మంత్రి పదవి ఇచ్చారని చెప్పారు. దాడులు చేస్తున్న వారిని ప్రోత్సహించేలా జగన్‌మోహన్‌రెడ్డి మనస్తత్వం ఉందని అనడానికి ఈ సంఘటనలు ఉదాహరణలు అని అన్నారు. గంజాయి సరఫరాకు కేంద్రంగా రాష్ట్రం తయారు అయ్యిందని అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి పాలన అంతా అరాచకం, విధ్వంసంగా సాగుతుందన్నారు. రాష్ట్రంలో 33 వేల మంది మహిళలు మిస్సింగ్ కావడం, 5 లక్షల మంది కల్తీ మద్యం తాగి మరణించడం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సాధించిన అభివృద్ధి అని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సంవతవ్సరానికి ఒక సారి ఇచ్చే 15 వేల రూపాయల కోసం ప్రజలు ఎదురు చూడాల్సిన పరిస్థితి అని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రజలే నెలకు రూ.15 వేలు సంపాధించేలా వనరులను తయారు చేస్తారని అన్నారు. ప్రజలంతా ఒక సారి ఆలోచించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయాలని అన్నారు. జనసేన నాయకురాలు రావి సౌజన్య మాట్లాడుతూ జగన్‌రెడ్డి చేస్తున్న ప్రసంగాలు అన్ని అబద్దపు మాటలేనని అన్నారు. ఈ డివిజన్‌లో వైస్‌షాప్ వల్ల తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని దేవినేని అవినాష్‌కు స్థానికులు అనేక సార్లు చెప్పినా స్పందన లేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందడం లేదన్నారు. అందువల్లనే నియోజకవర్గంలోని ప్రజలు తమకు సహాయం చేయాల్సిందిగా తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌ను కోరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నర్రా కిషోర్, చెన్నుపాటి గాంధీ, యడ్లపల్లి శివ నాగరాజు, ముమ్మలేని ప్రసాద్, శ్రీకాంత్ గరికపాటి శ్రీనివాసరావు, యలమంచిలి దేవేంద్ర, అన్నాబతుల బాబీ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ - జనసేన కలయికతో వైసీపీ వెన్నులో వణుకు



- ఓటమి భయంతో మేకపోతు గాంభీర్యం నటిస్తున్న వైసీపీ నేతలు
- విజయవాడలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన బొండా ఉమా

విజయవాడ (చైతన్యరథం): టీడీపీ- జనసేన కలయికతో వైసీపీ వెన్నులో వణుకు మొదలైందని, నిద్రలేని రాత్రులు గుడుపుతున్న ఆపార్టీ నేతలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుపై అడ్డగోలు ఆరోపణలు చేస్తూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని 25వ డివిజన్ సీతారాంపురం ఓల్డ్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ నుంచి "భవిష్యత్తుకు గ్యారెంటీ" పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో ఎన్ఐఏ దాడులు..

## - ఐసిస్ కుట్ర కేసులో 13 మంది అరెస్ట్




ఢిల్లీ: ఐసిస్ కుట్ర కేసుకు సంబంధించి మహారాష్ట్ర , కర్ణాటకలోని 44 ప్రాంతాల్లో ఏకకాలంలో జాతీయ దర్యాప్తు సంస్థ దాడులు ప్రారంభించింది. శనివారం తెల్లవారుజాము నుంచి నిర్వ హిస్తోన్న ఈ దాడుల్లో 13 మంది నిందితులను అరెస్టు చేసింది. ఐసిస్ కుట్ర కేసులో భాగంగా మహారాష్ట్రలోని పుణె, థాణె, మీరా భయాందర్‌తో సహా పలు ప్రాంతాల్లో ఎన్ఐఏ ఈ సోదాలు చేపట్టింది. మరోవైపు కర్ణాటకలోనూ ఈ దాడులు కొనసా గుతు న్నాయి. పుణెలో రెండు చోట్ల, థాణెలో 40 చోట్ల , కర్ణాటకలో రెండు ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇదీ చదవండి: వెడ్ ఇన్ ఇండియా... మీరే ప్రారంభించాలి ఇదిలా ఉండగా... పుణె ఐసిస్ మాడ్యుల్ కేసులో కీలక నిందితుడైన షానవాజ్‌ను ఢిల్లీలో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అతడి వద్ద నుంచి ఐఈడీలను తయారు చేసేందుకు ఉపయోగించే పలు రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఈ కేసుతో సంబంధమున్న వారందరినీ పట్టుకునేందుకు ఎన్ఐఏ అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు.

పుణె మాడ్యూల్ కేసుతో సంబంధమున్న మరో ఏడుగురిని ఎన్ఐఏ అరెస్టు చేసి గత నెలలో ఛార్జిషీట్ దాఖలు చేసింది. నిందితులు ఉగ్ర ముఠాలను ఏర్పాటు చేసి నిధులను సేకరిస్తున్నారని పేర్కొంది. వారి నుంచి మారణ యుధాలు, ఐఈడీ, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

## అస్సాం మయన్మార్‌లో భాగమన్న కపిల్ సిబల్...మండిపడ్డ హిమంత





ఢిల్లీ: "అస్సాం పై సీనియర్ న్యాయవాది, ఎంపీ కపిల్ సిబల్ చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెరలేపాయి. సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సందర్భంగా... "అస్సాం ఒకప్పుడు మయన్మార్‌లో భాగమే అంటూ సిబల్ వ్యాఖ్యానించారు. దీంతో ఇది కాస్తా రాజకీయ దుమారం రేపింది. ఈ వ్యాఖ్యలపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా మండిపడ్డారు. 1955 పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఏ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కపిల్ సిబల్ తన వాదనలు వినిపిస్తూ... "వలసలపై ఎలాంటి రికార్డులు ఉండవు. ఒకవేళ మీరు అస్సాం చరిత్రను చూసినట్లయితే... ఎవరు ఎప్పుడు వచ్చారనేది గుర్తించడం అసాధ్యమని మనకు అర్థమవుతుంది. వాస్తవానికి అస్సాం ఒకప్పుడు మయన్మార్‌లో భాగం. 1824లో చేసుకున్న ఒప్పందంలో భాగంగా అస్సాంను మయన్మార్ బ్రిటిష్ వారికి అప్పగించింది" అని వ్యాఖ్యానిం చారు. కపిల్ వాదనలకు సంబంధించి జాతీయ మీడియాల్లో కొన్ని కథనాలు రావడంతో ఇది కాస్తా వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలోనే అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ తాజాగా స్పందిస్తూ... సిబల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. "అస్సాం చరిత్ర గురించి తెలియని వారు... మా రాష్ట్రం గురించి మాట్లాడొద్దు. అస్సాం ఎప్పుడూ మయన్మార్‌లో భాగం కాదు. కొంతకాలం పాటు దీని గురించి గొడవలు జరిగాయి. అంతే తప్ప... అస్సాం మయన్మార్‌లో భాగమేనంటూ చెప్పే ఏ డేటాను ఇంతవరకూ నేను చూడలేదు" అంటూ సీఎం ఘాటుగా బదులిచ్చారు.

## ఐటి దాడుల్లో వెలుగులోకి నోట్ల గుట్టలు..

### - ఇప్పటి వరకు రూ.290 కోట్లు స్వాధీనం



ఢిల్లీ: దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఐటీ దాడుల్లో నోట్ల గుట్టలు బయటపడుతున్నాయి. ఒడిశా, జార్ఖండ్‌లలోని డిస్టిలరీ గ్రూప్, దాని అనుబంధ సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో రూ.290 కోట్లు పట్టుబడ్డాయి. ఒక్క అపరేషన్లోనే ఇంత నల్లధనం పట్టుబడటం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. నోట్ల లెక్కింపు కోసం శనివారం ఐటీ శాఖ 40 యంత్రాలను వినియోగించింది. పట్టుబడిన డబ్బును ప్రభుత్వ బ్యాంకులకు తరలించే ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వివిధ కంపెనీ అధికారులు, ప్రమేయం ఉన్న ఇతర వ్యక్తుల స్టేట్‌మెంట్‌లను రికార్డ్ చేస్తున్నారు. జార్ఖండ్‌కి చెందిన కాంగ్రెస్ నేత, రాజ్యసభ సభ్యుడు ధీరజ్ ప్రసాద్ సాహూ ఇంటిని కూడా ఐటీ అధికారులు తనిఖీ చేశారు. నగదు లెక్కింపు శనివారంతో ముగియనుంది. ఒడిశాలోని లిక్కర్ డిస్టిలరీ గ్రూపులపై ఐటీ శాఖ కఠినంగా వ్యవహరిస్తోంది. బొలంగీర్ జిల్లాలోని సుదాపరాలో మద్యం తయారు చేస్తున్న కొందరి నివాసం నుండి శనివారం 20 బ్యాగ్ ల నగదు స్వాధీనం చేసుకున్నారు.

## అయోధ్యలో రాముడ్ని ప్రతిష్ఠించేది అక్కడే!



ఢిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తున్న రామ మందిరం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. జనవరి 22న దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించి మందిరాన్ని ప్రారంభించాలని అలయ నిర్మాణ కమిటీ ఇప్పటికే నిర్ణయించింది. తాజాగా రామ మందిరంలోని గర్భగుడిలో మూల విరాట్‌ను ప్రతిష్ఠించబోయే స్థలం ఫొటోను రామమందిర ట్రస్టు సెక్రెటరీ చంపత్‌రాయ్ ట్విటర్‌లో పోస్టు చేశారు. "గర్భగుడి నిర్మాణం దాదాపు పూర్తయింది. శ్రీరాముడిని ఈ స్థానంలో ప్రతిష్ఠించబోతున్నాం. గర్భగుడి విద్యుదీకరణకు సంబంధించిన ఫొటోలను ఇప్పటికే మీతో పంచుకున్నాను" అని రాసుకొచ్చారు. 2020 ఆగస్టు 5న ప్రధాని నరేంద్ర మోదీ అయోధ్యలో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే.

## డబ్ల్యుపిఎల్ 2024 వేలంలో

# రికార్డు ధర పలికిన అన్‌క్యాప్డ్ ఆటగాళ్లు




ముంబయి: వచ్చే ఏడాది మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) (1171-2021) రెండో సీజన్ నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. దీంతో శనివారం మినీ వేలం నిర్వహించారు. ఈ ఏడాది డబ్ల్యూపీఎల్ ఆరంభమైన సంగతి తెలిసిందే. జట్లు వదులుకున్న వాళ్లతో పాటు ఇతర క్రికెటర్లను కలిపి ఇప్పుడు వేలం జరిగింది. మొత్తం 165 మంది అమ్మాయిలు... 104 మంది భారత క్రికెటర్లు, 61 మంది విదేశీయులు వేలం బరిలో నిలిచారు. దిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, యూపీ వారియర్స్ క్రికెటర్లను దక్కించుకోవడం కోసం పోటీపడ్డాయి. ఆసీస్ ఆల్‌రౌండర్ అనాబెల్ సదర్‌లాండ్ కనీస ధర రూ.80 లక్షలను దిల్లీ క్యాపిటల్స్ రూ. 2 కోట్లకు దక్కించుకుంది. దక్షిణాఫ్రికా పేసర్ షబ్నిమ్ కనీస రూ.40 లక్షలను ముంబయి ఇండియన్స్ రూ.1.2 కోట్లకు కొనుగోలు చేసింది. బేస్ ధర రూ.30 లక్షలు ఉన్న ఆస్ట్రేలియా బ్యాటర్ లిచ్‌ఫీల్డ్‌ను దక్కించుకోవడం కోసం గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్ పోటీపడ్డాయి. చివరకు రూ.1 కోటికి ఆమెను గుజరాత్ కొనుగోలు చేసింది. ఆసీస్ ఆల్‌రౌండర్ జార్జియా వేర్‌హామ్‌ను కనీస ధర రూ.30 లక్షలకు ఆర్సీబీ సొంతం చేసుకుంది. ఇంగ్లాండ్ బ్యాటర్ డ్యానీ వాట్‌ను కనీస ధర రూ.30 లక్షల వారియర్స్ కొనుగోలు చేసింది. కనీస ధర రూ.30 లక్షలు ఉన్న భారత స్పిన్నర్ ఏక్తా బిస్ట్‌ను రూ.60 లక్షలకు, ఇంగ్లాండ్ పేసర్ కేట్ క్రాస్‌ను బేస్ ధర రూ.30 లక్షలకు బెంగళూరు సొంతం చేసుకుంది.

**అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌కు రికార్డు ధర**

అన్‌క్యాప్‌డ్ ప్లేయర్స్‌లో కాష్వీ గౌతమ్ రికార్డు ధర పలికింది. రూ.10 లక్షలు బేస్ ధర ఉన్న ఈ ఆల్‌రౌండర్‌ను దక్కించుకోవడం కోసం గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్ తీవ్రంగా పోటీపడ్డాయి. చివరకు రూ.2 కోట్లకు గుజరాత్ దక్కించుకుంది. మరో అన్‌క్యాప్‌డ్ బ్యాటర్ వింద్రా దినేశ్ కూడా భారీ ధర దక్కించుకుంది. జాతీయ సీనియర్ జట్టుకు అడుగు దూరంలో నిలిచిన ఈ కర్ణాటక హిట్టర్ కనీస ధర రూ.10 లక్షలు ఉండగా... యూపీ వారియర్స్ రూ.1.3 కోట్లకు సొంతం చేసుకుంది. అన్‌క్యాప్‌డ్ భారత వికెట్ కీపర్ అపర్ణమోండల్‌ను కనీస ధర రూ.10 లక్షలకు దిల్లీ క్యాపిటల్స్ తీసుకుంది. అన్‌క్యాప్‌డ్ భారత ఆల్‌రౌండర్లు అమన్‌దీప్ కౌర్ (ముంబయి ఇండియన్స్), సైమా ఠాకూర్ (యూపీ వారియర్స్) వారి కనీస ధర రూ. 10 లక్షలకు దక్కించు కున్నాయి. మరో ఆల్‌రౌండర్ ఎస్.సంజనను రూ. 15 లక్షలకు ముంబయి తీసుకుంది. అన్‌క్యాప్‌డ్ భారత స్పిన్నర్ ప్రియా మిశ్రా (కనీస ధర రూ.10 లక్షలు)ను గుజరాత్ జెయింట్స్ రూ.20 లక్షలకు సొంతం చేసుకుంది.

**వీరికి షాక్ :** భారత జట్టులో కీలక ఆల్‌రౌండర్‌గా ఎదిగిన దేవిక వైద్యను ఏ ఫ్రాంచైజీ కూడా తీసుకోకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. డబ్ల్యూపీఎల్ ఆరంభ సీజన్ కోసం ఆమెను రూ.1.4 కోట్లు పెట్టి యూపీ వారియర్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. కానీ రాణించకపోవడంతో వదులుకుంది. భారతి పుల్మాలి, మోనా మెష్రామ్, పూనమ్ రౌత్ వంటి సీనియర్ ప్లేయర్లకు నిరాశే ఎదురైంది. వీరిని ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. భారీ ధర దక్కించుకుంటారని భావించిన ఆసీస్ ఆల్‌రౌండర్ కిమ్ గార్త్ (రూ.50 లక్షలు), వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డాటిన్ (రూ.50 లక్షలు), శ్రీలంక ఆల్‌రౌండర్ చమరి ఆటపట్టు (రూ.30 లక్షలు)లను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయకపోవడం గమనార్హం

## బీజేపీలో క్రమశిక్షణ లేదు : అశోక్ గెహ్లాట్



న్యూఢిల్లీ: హిందీ భాషా రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో ముఖ్యమంత్రుల ఎంపికపై బీజేపీ ఎడతెగని జాప్యం చేస్తుండటాన్ని రాజస్థాన్ అపద్ధర్మ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ తప్పుపట్టారు. బీజేపీలో క్రమశిక్షణ లేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పనితీరును మదింపు చేసేందుకు ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమావేశానికి గెహ్లాట్ హాజరు కావడానికి ముందు మీడియాతో మాట్లాడారు."ఆ పార్టీలో (బీజేపీ) క్రమశిక్షణ లేదు. అదే పని మేము చేసి ఉంటే మాపై ఎన్ని అభియోగాలు చేసేవారో చెప్పలేను. ఎన్నికలను బీజేపీ పోలరైజ్ చేసింది. కొత్త ప్రభుత్వానికి మేము సహకరిస్తాం" అని గెహ్లాట్ మీడియాతో చెప్పారు. రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ణిసేన అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగమేది దారుణహత్య కేసుపై మాట్లాడుతూ, ఎన్ఐఏ దర్యాప్తునకు ఎలాంటి అభ్యంతరం లేదని తాను డాక్యుమెంటుపై సంతకం చేశానని, కొత్త సీఎం కూడా ఈపని చేయవచ్చని చెప్పారు.

ఇప్పటికి ఏడు రోజులైనా ముఖ్యమంత్రి ఎంపిక చేయడంలో బీజేపీ జాప్యం చేస్తోందని, త్వరగా నిర్ణయం తీసుకోవాలని తాను కోరుతున్నానని అన్నారు. రాజస్థాన్ ఎన్నికల్లో బీజేపీ మతపరమైన అంశాలతో ప్రజలను పోలరైజ్ చేసిందని గెహ్లాట్ ఆరోపించారు. ట్రిపుల్ తలాక్, 370వ అధికరణ రద్దు, కన్హయ లాల్ హత్య అంశాలను లేవనెత్తడంతో పాటు, ముస్లింలకు రూ.50 లక్షలు ఇస్తుండగా, హిందువులకు రూ.5 లక్షలు మాత్రమే ఇస్తున్నారంటూ అబద్ధాలు ప్రచారం చేశారని, అబద్ధాల వ్యాప్తితోనే ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని ఆరోపించారు. అయినప్పటికీ కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి తాము సహకరిస్తామని తెలిపారు.

### గాజాలో కాల్పుల విరమణకు ఐరాస తీర్మానం..

# వీటో పవర్‌తో అడ్డుకున్న అమెరికా

న్యూయార్క్: ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకరపోరు సాగుతోంది. ఈ దాడులతో గాజాలోని సామాన్య ప్రజల బతుకు ఛిద్రమవుతోంది. ఈ క్రమంలో గాజాలో తక్షణమే కాల్పులు విరమణ జరగాలని ఐరాస భద్రతా మండలి డిమాండ్‌ను అమెరికా వ్యతిరేకించింది. అందుకోసం తన వీటో పవర్‌ను ఉపయోగించింది. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ కోసం భద్రతా మండలిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రతిపాదించిన 'ముసాయిదాకు 13 మంది అనుకూలంగా ఓటేశారు. బ్రిటన్ ఓటింగ్‌కు దూరం జరిగింది. గాజాలో మానవతా సంక్షోభ నివారణ నిమిత్తం ఇటీవల ఐరాస చీఫ్ అంటోనియో గుటెరస్ అసాధారణ అధికారాన్ని ఉపయోగించారు. యూఎన్ ఛార్టర్‌లోని ఆర్టికల్ 99ను ప్రయోగించారు. ఈ ప్రత్యేక అధికారంతో అంతర్జాతీయంగా ఆందోళనలను కలిగించే పరిస్థితుల్లో భద్రతా మండలిని సమావేశపరచవచ్చు. దీనిలో భాగంగా సమావేశమైన మండలిలో ఓటింగ్ జరిగింది. అయితే మండలిలో శాశ్వత సభ్యదేశమైన అమెరికా తన వీటో అధికారంతో తీర్మానాన్ని అడ్డుకుంది. మండలిలో మొత్తం 15 సభ్య దేశాలు ఉన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కాల్పుల విరమణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

అది హమాస్ పుంజుకునేందుకు ఉపయోగపడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే గాజాలో పౌరుల రక్షణ కోసం, బందీల విడుదల కోసం యుద్ధంలో స్వల్ప విరామాలకు మాత్రం అమెరికా అనుకూలంగా ఉంది. ఆ దేశ ప్రతినిధి రాబర్ట్ వుడ్ మాట్లాడుతూ... 'ఈ తీర్మానం వాస్తవికతకు దూరంగా ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి



ప్రభావం ఉండదు. ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రజలు శాంతి, భద్రతల మధ్య జీవించాలని అమెరికా బలంగా కోరుకుంటోంది. అయితే ఈ అస్థిరమైన కాల్పుల విరమణకు అంగీకరిస్తే... హమాస్ మరో యుద్ధానికి ప్రణాళిక రచిస్తుంది. శాంతిపై, రెండు దేశాల సిద్ధాంతంపై హమాస్‌కు విశ్వాసం లేదు' అని అన్నారు. ప్రస్తుత ముసాయిదాలో సవరణలు చేయాలని అమెరికా సూచించింది. అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఖండించాలని డిమాండ్ చేసింది. ఆ నరమేధంలో 1200 మంది అసువులుబాసారు. 240 మంది బందీలుగా మారారని ఇజ్రాయెల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. హమాస్ చర్యల పట్ల ఎలాంటి ఖండన లేకపోవడంతో ఓటింగ్‌కు దూరమయ్యామని బ్రిటన్ తెలిపింది.

## చైనాకు చెందిన మూడు కంపెనీలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన అమెరికా



వాషింగ్టన్: చైనాలోని ఉయ్ఘర్లు మరియు ఇతర మైనారిటీలకు సంబంధించిన బలవంతపు కార్మిక చాకిరిని లక్ష్యంగా చేసుకుని అమెరికా శుక్రవారం వాణిజ్య బ్లాక్ లిస్ట్‌ను విస్తృతం చేసింది. మూడు చైనీస్ కంపె నీలు కొఫ్కో షుగర్ హోల్డింగ్, సిచువాన్ జింగ్‌వైదా టెక్నాలజీ గ్రూప్ మరియు అన్హుయ్ జిన్హ్వా న్యూ మెటీరియల్స్ ఉత్పత్తులపై నిషేధం విధించింది. ఈ మూడు కంపెనీల్లో ఉయ్ఘర్లు, ఇతర మైనార్టీలకు చెందిన కార్మికులను బలవంతంగా వెట్టిచాకిరి చేయిస్తున్నారని, అందుకే ఈ మూడు కంపెనీల ఉత్పత్తులను నిషేధించినట్లు తెలిపింది. డిసెంబర్ 11వ తేదీ నుండి ఈ మూడు కంపెనీలకు చెందిన ఉత్పత్తులు అమెరికాలోకి రావడానికి వీల్లేదని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నిషేధించిన చైనా కంపెనీల సంఖ్య 30కి పెరిగింది. కొఫ్కో షుగర్ హోల్డింగ్స్ పంచదారను ఉత్పత్తి చేస్తుండగా, జింగ్‌వైదా టెక్నాలజీస్ నెట్‌వర్క్ ట్రాన్స్‌ఫార్మర్లు, రేడియో ఫ్రీక్వెన్సీ ఫిల్టర్లను తయారు చేస్తోంది. ఇక జిన్హ్వా న్యూ మెటీరియల్స్ దుస్తులకు సంబంధించిన మేటీరియల్స్ తయారు చేస్తోంది. అమెరికాతోపాటు పాశ్చాత్య దేశాలకు చెందిన చట్టసభల ప్రతినిధులు చైనాలోని జిన్‌జియాంగ్ ప్రాంతానికి చెందిన ఉయ్ఘర్లను మత ప్రాతపాదికను నరమేధానికి పాల్పడుతున్నారని ఆరోపిస్తుండగా చైనా ఖండిస్తోంది.

## మెక్సికోలో క్రిమినల్స్, రైతులకు మధ్య పోరాటం, 11 మంది మృతి



మెక్సికో సిటీ: సెంట్రల్ మెక్సికోలో ఒక క్రిమినల్ ముఠా నుండి ముష్కరులు మరియు ఒక చిన్న వ్యవసాయ సంఘం నివాసితుల మధ్య హింసాత్మక ఘర్షణ జరిగింది. దీని ఫలితంగా కనీసం 11 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. రాజధాని మెక్సికో సిటీకి నైరుతి దిశలో 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న టెక్స్‌కల్‌టిట్లాన్ అనే కుగ్రామంలో ఈ ఘర్షణ జరిగినట్లు పోలీసులు తెలిపారు. కొడవళ్లు మరియు వేట రైఫిల్స్‌తో కౌబాయ్ టోపీలు ధరించిన గ్రామస్థులు తుపాకీ కాల్పుల మధ్య అనుమానిత ముఠా సభ్యులను వెంబడిస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో పోరాట దృశ్యాలు వెలువడ్డాయి. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన కథనాలు ప్రకారం గ్రామస్తులు కార్టెల్ ద్వారా జరుగుతున్న దోపిడీకి విసిగిపోయారని తెలుస్తోంది. క్రిమినల్స్ మిలటరీ తరహా యూనిఫాంలు ధరించినట్లు తెలుస్తోంది, కొందరు హెల్మెట్లతో ఉన్నారు. 11 మంది ప్రాణాలను బలిగొన్న ఈ పోరాటంలో గ్రామస్తులు వారి శరీరాలు,వాహనాలకు నిప్పుపెట్టినట్లు సమా చారం. స్థానిక మీడియా ప్రకారం, ఎకరానికి (హెక్టారు) దోపిడీ రుసుము చెల్లించాలని స్థానిక రైతులను డిమాండ్ చేయడానికి ఫామిలియా మిచోకానా గన్‌మెన్ నుండి ముష్కరులు ముందుగా వచ్చారు. మృతుల్లో ఎనిమిది మంది ముఠా సభ్యులు కాగా, ముగ్గురు గ్రామస్తులు కూడా ఈ ఘర్షణలో మరణించారని పోలీసులు తెలిపారు. ముఠా ఏది అనేది గుర్తించబడనప్పటికీ, హింసాత్మక ఫామిలియా మిచోకానా డ్రగ్ కార్టెల్ ఒక దశాబ్దం పాటు ఆ ప్రాంతంలో ప్రబలంగా ఉంది. ఈ సంఘటనపై మరిన్ని వివరాలను అందించడానికి రాష్ట్ర పోలీసులు నేషనల్ గార్డ్ మరియు ఇతర అధికారులతో కలిసి పని చేస్తున్నారు.

## కార్గిల్ చొరబాట్లను వ్యతిరేకించినందుకే నన్ను పదవి నుంచి తొలగించారు : పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్

లాహోర్: భారతదేశం మరియు ఇతర పొరుగు దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పినందున, కార్గిల్ చొరబాట్లను వ్యతిరేకించినందుకు (చివరి) జనరల్ పర్వేజ్ ముషారఫ్ 1999లో తనను ప్రభుత్వం నుండి తొలగించారని పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ శనివారం అన్నారు. మూడు పర్యాయాలు ప్రధానిగా పనిచేసిన తనను ముందస్తుగా ప్రధాని పదవి నుంచి ఎందుకు తప్పించారని ఆయన ప్రశ్నించారు. "నేను 1993 మరియు 1999లో ఎందుకు తొలగించబడ్డానో నాకు చెప్పాలి. నేను కార్గిల్ ప్రణాళికను వ్యతిరేకించినప్పుడు అది జరగకూడదని... నన్ను (జనరల్ పర్వేజ్ ముషారఫ్) పదవీచ్యుతుడయ్యాడు. ఆ తర్వాత నేను చెప్పింది నిజమని తేలింది" అని షరీఫ్ అన్నారు. వచ్చే ఎన్నికల కోసం తన పార్టీ టిక్కెట్లను ఆశించే వారితో ఇక్కడ మాట్లాడుతున్నాను. షరీఫ్ పాకిస్థాన్ ప్రధానిగా ఉన్నప్పుడే ఇద్దరు భారత ప్రధానుల పాకిస్థాన్ పర్యటన గురించి కూడా మాట్లాడారు. "మేము ప్రతి అంశంలోనూ సహకారం ఇచ్చిపుచ్చుకున్నాం. నేను ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో, ఇద్దరు భారత ప్రధానులు పాకిస్తాన్‌ను సందర్శించారు. మోడీ సాహబ్ మరియు వాజ్‌పేయి సాహబ్ లాహోర్‌కు వచ్చారు," అని మాజీ ప్రధాని భారతదేశం మరియు ఇతర పొరుగు దేశాలతో మెరుగైన సంబంధాలను నొక్కి చెప్పారు. "భారత్, ఆఫ్ఘనిస్తాన్ మరియు ఇరాన్‌లతో మన సంబంధాలను మెరుగుపరచుకోవాలి. చైనాతో మరింత బలమైన



సంబంధాలను ఏర్పరచుకోవాలి" అని షరీఫ్ అన్నారు. ఆర్థికాభివృద్ధిలో పాకిస్థాన్ పొరుగు దేశాల కంటే వెనుకబడి ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. "విలాసవంతమైన కార్లలో తిరిగేందుకు మేము అధికారంలోకి రావాలని కోరుకోవడం లేదు, అయితే ఈ దేశాన్ని నాశనం చేసిన మరియు మాపై తప్పుడు కేసులు బనాయించిన వారికి జవాబుదారీతనం కావాలి" అని షరీఫ్ అన్నారు.

## సంరక్షకుడికి రూ.97 వేల కోట్ల ఆస్తిని ఇస్తున్న కుబేరుడు




స్విట్జర్లాండ్‌కు చెందిన ఓ కుబేరుడు మంచి మనసు చాటుకున్నారు. వృద్ధాప్యంలో తనను కంటికి రెప్పలా చూసుకున్న సంరక్షకుడిని దత్తత తీసుకునేందుకు సిద్ధమయ్యారు. తన 11 బిలియన్ డాలర్ల ఆస్తిని అతడి పేరుపై రాయబోతున్నారు. ఈ మేరకు స్విస్ మీడియా కథనాలు వెల్లడించాయి. స్విట్జర్లాండ్‌కు చెందిన ప్రముఖ లగ్జరీ ఉత్పత్తుల సంస్థ హెర్మెస్ (గ7ఙాఅ)ను 1837లో థియెర్రీ హెర్మెస్ స్థాపించారు. థియెర్రీ కుటుంబంలో ఐదో తరానికి చెందిన వారసుడు నికోలస్ ప్యూచ్. 80ఏళ్ల నికోలస్‌కు హెర్మెస్ కంపెనీలో 5-6 శాతం వాటాలున్నాయి. ప్రస్తుతం ఆయన ఆస్తుల విలువ దాదాపు 11 బిలియన్ డాలర్లు (అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.97వేల కోట్లకు పైమాటే). అయితే, నికోలస్‌కు వివాహం కాలేదు. వారసులెవరూ లేకపోవడంతో ఆయన తదనానంతరం ఆ ఆస్తంతా ఎవరికి దక్కబోతుందనే దానిపై స్థానికంగా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే తన ఆస్తికి వారసుడి విషయంలో నికోలస్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు స్విస్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. గత కొన్నేళ్లుగా తన బాగోగులు చూసుకుంటున్న 51 ఏళ్ల సంరక్షకుడిని నికోలస్ దత్తత తీసుకునేందుకు సిద్ధమైనట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఆయన ఓ న్యాయ బృందాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. చట్టప్రకారం దత్తత పూర్తయిన తర్వాత ఆ సంరక్షకుడికి తన 11 బిలియన్ డాలర్ల ఆస్తిని వారసత్వంగా అప్పగించనున్నట్లు సమాచారం. అయితే, ఆ సంరక్షకుడి పేరును మాత్రం సదరు కథనాలు వెల్లడించలేదు. అతడికి పెళ్లయి, ఇద్దరు పిల్లలున్నట్లు మాత్రం తెలిపాయి. ఇప్పటికే ఆ సంరక్షకుడికి నికోలస్ 5.8 మిలియన్ డాలర్ల విలువైన తన ఆస్తులను అప్పగించినట్లు సమాచారం. మొరాకో, మాంట్రియక్స్ వంటి నగరాల్లోని కొన్ని ఆస్తుల తాళాలను అతడికి ఇచ్చేశారు.

కుటుంబ తగాదాల వల్లే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2014లో హెర్మెస్ సూపర్‌వైజరీ బోర్డ్ నుంచి నికోలస్ అర్ధంతరంగా వైదొలిగారు. ఆ ఏడాది మరో ఫ్యాషన్ కంపెనీ ఎల్‌వీఎం హెచ్... హెర్మెస్ కంపెనీలో బలవంతంగా 23శాతం వాటాలను దక్కించుకుంది. ఈ ప్రక్రియను అడ్డుకునేందుకు హెర్మెస్ కుటుంబసభ్యులు. కంపెనీలోని తమ వాటాలతో ఓ హోల్డింగ్ కంపెనీని ఏర్పాటు చేయగా... నికోలస్ మాత్రం తన వాటాను అట్టి పెట్టుకున్నారు. అది కుటుంబంలో విభేదాలకు కారణమైంది. ఆ తర్వాత నికోలస్... బోర్డు నుంచి వైదొలిగారు. దీంతోనే... నికోలస్ తన ఆస్తులపై ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అయితే, తన వారసత్వ ప్రణాళికను అమలు చేసేందుకు నికోలస్ చట్టపరంగా సవాళ్లను ఎదుర్కొనేలా కన్పిస్తోంది. స్విట్జర్లాండ్‌లో పెద్దవాళ్లను దత్తత తీసుకోవాలంటే కొన్ని నిబంధనలు ఉన్నాయి. దత్తత వెళ్లే వ్యక్తి మైనర్‌గా ఉన్నప్పుడు కనీసం ఒక సంవత్సరం పాటు దత్తత తీసుకునేవ్యక్తి ఆ మైనర్‌తో కలిసి జీవించి ఉండాలి. మరోవైపు. నికోలస్ ఆ సంరక్షకుడిని దత్తత తీసుకుంటే. దానిపై హెర్మెస్ కుటుంబసభ్యులు కోర్టులో దావా వేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

## ఐదోసారి అధ్యక్ష ఎన్నికలకు సిద్ధమౌతున్న పుతిన్



మాస్కో: ఐదోసారి రష్యా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సిద్ధమౌతున్నాడు. ఈమేరకు శుక్రవారం క్రెమ్లిన్‌లో మిలటరీ అధికారులతో సమావేశమనంతరం ఆయన తన నిర్ణయాన్ని ప్రకటించారు. మాజీ కేజీబీ ఏజెంట్ అయిన పుతిన్ మొదటిసారిగా 1999లో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత వరుసగా మూడు సార్లు అధ్యక్షుడిగా గెలిచాడు. పుతిన్ అధ్యక్షుడు అయ్యేనాటికి రష్యా ఆర్థిక పరిస్థితి ఘోరంగా ఉండేది, అంతర్జాతీయంగా కూడా పరువు, ప్రతిష్టలు తక్కువగా ఉన్నాయి. కానీ పుతిన్ రష్యా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాడు. రష్యాకు మళ్లీ అంతర్జాతీయ రంగంలో పూర్వ వైభవం కొంతమేరకు తీసుకువచ్చాడు. అయితే ఉక్రేయిన్ యుద్ధం ఆయన ప్రతిష్టను మొదట్లో కొంత మసక బార్చింది. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించిన వెంటనే రష్యాలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. పాశ్చాత్య దేశాలన్నీ పెద్ద ఎత్తున ఆంక్షలు విధించాయి. దీంతో రష్యా ఆర్థిక పరిస్థితి దిగజారింది. దీనికితోడు యుద్ధంలోనూ కొన్ని ఎదురు దెబ్బలు తగిలాయి. ఈ తరుణంలో పుతిన్ పని అయిపో యిందనే అందరూ అనుకున్నారు. కానీ రష్యా ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజు కుంది. ఆంక్షలను సైతం ఎదిరించి ఆర్థిక వ్యవస్థను పుతిన్ మళ్లీ గాడి లో పెట్టాడు. తనకు వ్యతిరేకంగా ఉన్నవారిపై ఉక్కు పాదం మోపి జైళ్లలో పడేశాడు. అటు ఉక్రెయిన్ యుద్ధంలోనూ కొన్ని విజయాలు దక్కాయి. దీంతో మళ్లీ పుతిన్ పుంజుకున్నాడు. ఈ నేపథ్యంలో ఐదోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నాడు.